


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 230 • పేజీలు : 8 • సోమవారం 13 మే 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## 'ఓటు'కు విలువెంతో?



- వ్యాపారంగా మారిన ఎన్నికలు
- అపహాస్యంగా ఓట్ల కొనుగోళ్లు
- అపహాస్యం అవుతున్న ప్రజాస్వామ్యం
- ఖరీదైనవిగా మారుతున్న ఎన్నికలు
- డబ్బులు పెట్టి ఓట్లు కొనుగోలు..
- గెలుపు లక్ష్యంగా డబ్బు, మద్యం పంపిణీ
- నీళ్లప్రాయంగా ప్రజల డబ్బు
- పాలకులూ, ప్రజలూ మారాలి
- రాజకీయ సంస్కరణలు రావాలి

**అమరావతి, మే 12 (ఆంధ్రపత్రిక):** ఎన్నికలు అపహాస్యం అవుతున్నాయి. డబ్బులతో ఓట్లను కొనుగోలు చేయడం అన్నది చిటికెలో పని అన్న చందంగా మారింది. ఎన్నికల విన్యాసం చూస్తుంటే ప్రజాప్రతినిధులు ఎన్నికలను పక్కా వ్యాపారంగా మార్చారు. డబ్బులు పెట్టి ఓట్లు కొనుగోలు చేసి, ప్రజలపై సవారీ చేసేలా తయారవుతున్నారు. గెలుపు లక్ష్యంగా విచ్చలవిడిగా డబ్బు,మద్యం ఖర్చు పెడుతున్న తీరు మన ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేదిగా తయారయ్యింది. ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూలేని విధంగా ధన ప్రవాహం కొనసాగింది. ఇంతగా డబ్బులు ఎక్కడివి.. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. గెలిచాక ఏం చేస్తారన్న దానికి సమాధానం లేదు. బహిరంగంగా డబ్బులు పంచుతున్న మిగతా 7లో

## ఎన్నికలకు సర్వం సిద్ధం



- ఏపీలో సార్వత్రిక సమరం
- తీర్పు ఇవ్వబోతున్న ఓటరు
- జగన్, చంద్రబాబుల భవితవ్యంపై తీర్పు
- 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు పోటీ
- ఉదయం 7నుంచే పోలింగ్ ప్రారంభం
- సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- భారీ బందోబస్తు మధ్య ప్రత్యేక బస్సుల్లో తరలింపు
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### నేడే ఎన్నికలు..

**అమరావతి, మే 12 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల సమరంలో అసలు ఘట్టం నేడు ఆవిష్కృతం కానుంది. ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ నేడు పోలింగ్ జరుగ నుంది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు పోటీ జరుగనుండగా ఏపీలో 25 స్థానాలకు పోటీ జరుగుతోంది. ఇక ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రి 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. ఈ మేరకు పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన సామాగ్రితో ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ప్రత్యేక మిగతా 7లో







## రేపు మోదీ నామినేషన్‌కు చంద్రబాబుకు ఆహ్వానం



**అమరావతి, మే 12 (ఆంధ్రపత్రిక):** ప్రధాని మోదీ మే 14న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్ సభ స్థానానికి నామినేషన్ సమర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమిలోని ప్రధాన పార్టీల నేతలను మోదీ ఆహ్వానించారు. ఇందులో భాగంగా తన నామినే షన్ కార్యక్రమానికి రావాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి మోదీ ఆహ్వానం పంపించారు. ఈ క్రమంలోచంద్రబాబు మంగళవారం గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో వారణాసి వెళ్తారు. మోదీ నామినేషన్ సమర్పణ కార్యక్రమం అనంతరం ఎన్డీఏ పక్షాలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బాబు మాట్లాడతారు. అనంతరం అదే రోజు సాయంత్రం విజయవాడకు చేరుకుంటారు.

## కారులో కోటిన్నర...



**విశాఖపట్నం, మే 12 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల వేళ విశాఖ నగరంలో భారీగా నగదు పట్టు బడింది. ఆర్కే బీచ్ సమీపంలోని పాండురంగాపురం వద్ద రూ.కోటిన్నర నగదును అధికారులు స్వాధీ నం చేసుకున్నారు. నగదు తరలిస్తున్నట్లు సీ విజిల్ యాప్ ద్వారా సమాచారం రావడంతో జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. కారులో నగదు ఉన్నట్లు అధికారులు గుర్తించిన వెంటనే వాహనాన్ని వదిలేసి నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అయితే, ఈ భారీ మొత్తం ఎవరిది? అన్నదానిపై దర్యాప్తు కొనసాగుతోంది.

## విజయవాడ హైవేపై కొనసాగుతున్న రద్దీ



**హైదరాబాద్,మే 12 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల నేపథ్యంలో నగరవాసులు సొంతూర్లకు పయణమయ్యారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగిపోయింది. ఆదివారం ఉదయం నుంచే రద్దీ కొనసాగింది. బస్సులతోపాటు సొంత వాహనాల్లో ఓటర్లు తరలివెళ్తుండటంతో ఎల్బీనగర్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎల్బీనగర్ నుంచి పనామా వరకు మిగతా 7లో

## నేడు తెలంగాణలో లోక్‌సభ సమరం

- 17 స్థానాలకు హోరాహోరీ పోటీ
- మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా సీట్లు
- డబుల్ డిజిట్‌పై కన్నేసిన కాంగ్రెస్, బిజెపి
- ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం
- పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన ఈసీ

**హైదరాబాద్, మే 12 (ఆంధ్రపత్రిక):** తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. సత్తా చాటాలని బిజెపి చూస్తోంది. 400 సీట్ల టార్గెట్‌లో కనీసం ఏడెనిమిది సీట్లు సాధించాలన్న పట్టుదలతో ప్రచారం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం ఈ ఎన్నికల్లో విశేషం. అలాగే నడ్డా, అమిత్ షాతో పాటు ఇతర రాష్ట్రాల సీఎంలు కూడా ప్రచారంలో పాల్గొన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో అనూహ్యంగా నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు మెజారిటీ స్థానాలు కైవశం చేసుకోవడానికి ఉవ్విళ్లూరుతుండగా.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం నిలుపుకొనే ప్రయత్నం మిగతా 7లో



## ఓటింగ్ శాతం పెరిగే అవకాశం

విదేశాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన ఓటర్లు

ఓటు హక్కు వినియోగించుకోవడానికి వస్తున్న ఎన్ఆర్ఐలు..

తెలంగాణ ప్రవాసుల కన్నా ఆంధ్రప్రదేశ్ వాళ్లే ఎక్కువగా రావడం విశేషం.. 7లో

## పది రాష్ట్రాల్లో 96 స్థానాలకు ఎన్నికలు



- నేడు నాలుగో విడత సార్వత్రిక ఎన్నికల పోలింగ్
- ఏపీలో 25, తెలంగాణలో 17 స్థానాలకు పోటీ
- ఎంపీ ఎన్నికలతో పాటే ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు
- బరిలో యూపిలో సమాజ్‌వాదీ నేత అఖిలేష్ యాదవ్
- భారీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, మే 12 (ఆంధ్రపత్రిక):** నేడు దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నాలుగో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం అయింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం భద్రతా ఏర్పాట్లు చేసింది. నాలుగో విడతలో ఏపీ, తెలంగాణ సహా మొత్తం 10 రాష్ట్రాల్లో నేడు పోలింగ్ జరగనుంది. నాలుగో విడతలో 96 స్థానాల్లో పోలింగ్ జరుగుతోంది. ఏపీ(25), తెలంగాణ (17), బిహార్(5), మిగతా 7లో



## తెలంగాణకు భారీ వర్షాలు

- తెలంగాణలో పిడుగులతో వర్షాలు
- వాతావరణశాఖ హెచ్చరికలతో సీఎం సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- మెదక్ జిల్లాలో పిడుగుపాటుకు తండ్రీకొడుకుల మృతి

**హైదరాబాద్, మే 12 (ఆంధ్రపత్రిక):** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమిక్ష మిగతా 7లో



## కేజ్రీవాల్‌కీ గ్యారంటీ

- పది గ్యారెంటీల ప్రకటన
- బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ఇండియా కూటమి ప్రచారం
- ఏ ఒక్క హామీని నెరవేర్చని బీజేపీ
- నేను హామీ ఇస్తే అది కచ్చితంగా అమలవుతుంది
- ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

7లో

## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- ఎన్నికలకు ముందే సిరా చుక్క?
- డబ్బులు ఇచ్చి ఓటు వేయకుండా కట్టడి
- సోషల్ మీడియాలో ప్రచార దుమారం
- సీరియస్‌గా స్పందించిన ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనా
- భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే చెరగని సిరా..
- అలాంటి వాటిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**అమరావతి, మే 12 (ఆంధ్రపత్రిక):** కొందరు కొత్త తరహా రాజకీయ మోసాలకు తెరలేపారు. డబ్బులు ఇచ్చి ఓటేయకుండా ముందే వేలుపై సిరా గుర్తు పెట్టిస్తున్నారన్న మిగతా 7లో



## అధికారులు తక్షణమే స్పందించాలి

- బస్సులు సమకూర్చడంలో ప్రభుత్వం విఫలం:
- ప్రయాణికుల సమస్యలను పట్టించుకోని ఆర్టీసీ
- అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలి
- ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలి
- జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

7లో

## అవస్థలు పడుతున్న ప్రయాణీకులు

- విజయవాడ బస్టాండ్‌లో ప్రయాణికుల పడిగాపులు
- సొంతూళ్లకు వెళ్లేందుకు బస్సులు లేక తిప్పలు
- రెగ్యులర్ సర్వీసులు కూడా ఏ మాత్రం సరిపోని పరిస్థితి
- రిజర్వేషన్ కేంద్రాల వద్ద భారీ క్యూలు

**విజయవాడ,మే 12 (ఆంధ్రపత్రిక):** ఓటు వేసేందుకు వస్తున్న ప్రయాణికులతో విజయవాడ బస్టాండ్‌లో విపరీతమైన రద్దీ పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రయాణికులు తమ సొంత గ్రామాలకు వెళ్లేందుకు బస్టాండ్‌లో నిరీక్షించారు. అయితే రద్దీకి సరిపడా బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేయని పరిస్థితి. విజయవాడ నుంచి గుడివాడ, మచిలీపట్నం, మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# సైలెంట్ కిల్లర్

రక్తపోటు నియంత్రణ, నివారణకు చేస్తున్న విశేష కృషికి భారతదేశం ఆ మధ్య ప్రత్యేక పురస్కారాన్ని గెలుచుకుంది. ఐక్య రాజ్య సమితి నుంచి ఈ అవార్డును భారత్ సాధించుకుంది. జాతీయ ఆరోగ్య మిషన్ కింద చేపట్టిన 'భారత రక్తపోటు నియంత్రణ కార్యక్రమం' (ఐహెచ్‌సీఐ) ద్వారా ప్రాథమిక ఆరోగ్య సేవల వ్యవస్థలో అందిస్తున్న సేవలకు వచ్చిన గుర్తింపు అది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ హర్షాతిరేకాలు వ్యక్తం చేసింది. అయినా, క్షేత్ర వాస్తవాలు విస్తు కొలుపుతున్నాయి. రక్తపోటు తీరు తెన్నులను ఓ మారు విహంగవీక్షణం వేద్దాం.'ఆయుష్మాన్ భారత్' నినాదంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం ముందుకు సాగింది. దేశ ఆరోగ్య పరిస్థితిని,ముఖ్యంగా 'రక్తపోటు' పై సమీక్ష చేసుకొని మరింత శక్తివంతంగా ముందుకు కదలాల్సిన అవసరం జాతి ముందు, ప్రభుత్వాల ముందు ఉంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం భారతదేశంలో ప్రతి నలుగురిలో ఒకరికి రక్తపోటు ఉన్నట్లు తెలుస్తోంది.ఆ యా స్థాయిలలో కొంత వ్యత్యాసం ఉన్నా, రక్తపోటు బారిన పడుతున్నవారి సంఖ్య పెరుగుతూ ఉండడం క్షేమదాయకం కాదు. వయసు,వాళ్ళు పనిచేస్తున్న రంగాలతో కూడా సంబంధం లేకుండా రక్తపోటుకు గురికావడం ఆలోచనలను రేకెత్తిస్తోంది. నగరవాసులే కాక పల్లెలకు, పిల్లలకు కూడా పాకడం ఇంకా ఆందోళనకరం.వీటన్నిటిని 'జీవనశైలి' (లైఫ్ స్టైల్)ఖాతాలోకి వేస్తున్నారు.ఆలోచనా విధానం, ఆహారం,నిద్ర,విశ్రాంతి,పనివేళలు మొదలైన వాటిల్లో ప్రబలుతున్న క్రమశిక్షణారాహిత్యం,తగినంత వ్యాయామం లేకపోవడం, శరీరాన్ని ఎక్కువ సుఖపెట్టడం వంటివన్నీ కొంపముంచుతున్నాయి. రక్తపోటు వ్యాధి (డిసీజ్) కాదు. జీవవ్యవస్థలో క్రమం తప్పడం (డిజ్ ఆర్డర్)గా వైద్యులు చెబుతారు. రక్తపోటు శృతి మించినా,తగ్గినా ప్రమాదమే. రక్తపోటు వున్న చాలామందిలో ఆ లక్షణాలు కనిపించవు. శరీరానికి ఎంతోకొంత హాని జరిగిన తర్వాత కానీ ఎంతో కొంత అర్థమవదు.ఒక్కొక్కసారి ఆ అవకాశం కూడా ఉండదు. ఉన్నపళంగా కుప్పకూలిపోయి మరణించే సంఘటనలను మనం చూస్తూనే ఉన్నాం.అందుకే దీనిని 'సైలెంట్ కిల్లర్' అంటారు. ఒక వయస్సును చేరుకున్నప్పటి నుంచీ తరచూ వైద్య పరీక్షలు చేయించుకోమని నిపుణులు పదే పదే సూచిస్తున్నారు.రక్తపోటు అదుపులో లేకపోతే గుండె జబ్బులు,మూత్రపిండాల వ్యాధులు కూడా ముసురుకుంటాయి. రక్తపోటు పెరుగుదల, తరుగుదల వ్యత్యాసాలలో మనసు పాత్ర కూడా కీలకం.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. అందులో 120/80 ఉండడం ఆరోగ్యవంతుల లక్షణంగా చెబుతోంది.ఎగువ సంఖ్య సిస్టోలిక్ - దిగువ సంఖ్య డయాస్టోలిక్ అన్నవి వైద్యశాస్త్ర పరిభాష. వీటి కంటే ఎక్కువ తక్కువలు ఉంటే,దానిని రక్తపోటుగా భావిస్తున్నారు.ఈ సంఖ్యలపై ఇంకా పెద్ద చర్చ జరుగుతోంది, పరిశోధనలు కూడా జరుగుతున్నాయి.ఈ అంశాలను అటుంచగా... రక్తపోటుపై వ్యక్తిగతంగా ఎవరికి వారే శ్రద్ధ పెట్టాలి.వైద్య విద్య,సేవలు, ఔషధాలు,పరిశోధనలు మొదలైన వాటిపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ,కుటుంబ సంక్షేమ విభాగం, ఇండియన్ కౌన్సిల్ అఫ్ మెడికల్ రీసర్చ్,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత అప్రమత్తవ్వాల్సిన తరుణంలోనే మనం ఉన్నాం.ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ ఇందులో కీలకం. 'నేషనల్ హెల్త్ మిషన్' మరింత చురుకుగా సాగాల్సి ఉంది. ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యం.వైద్యసేవలను అందుబాటులో ఉంచడం మరింత ముఖ్యం.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వసతులు,సేవలు,నైపుణ్యంలో మెరుగుదల సాధిస్తూ ప్రజలకు విశ్వాసం కల్పించడం చాలా ముఖ్యం.ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టడం,చట్టాలను కఠినంగా అమలుపరచడం అంతే ముఖ్యం.ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు కల్పించడం,అన్ని రకాల కాలుష్యాన్ని అరికట్టడం మరెంతో ముఖ్యం.వైద్య సేవల విభాగానికి సంబంధించి వికేంద్రీకరణ కూడా ముఖ్యం. పల్లెలు, చిన్న చిన్న పట్టణాలతో పాటు మన్యసీమల్లోనూ వైద్య సేవా వ్యవస్థలు,అవగాహనా సదస్సులను మరింత శక్తివంతంగా మల్చాలి.రక్తపోటును తగ్గించే క్రమంలో సరికొత్త వైద్య విధానాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఆస్ట్రేలియాలోని మోనాష్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు సరికొత్త విధానాలను రూపొందించారు.రక్తపోటును పెంచే కిడ్నీల నుంచి మెదడుకు సంకేతాలు పంపకుండా మధ్యలో ఉన్న నరాలను నిర్వీర్యం చేస్తూ రక్తపోటును నియంత్రించే విధానాన్ని అవలంబిస్తున్నారు. ఈ విధానం వల్ల మూడేళ్ళ పాటు రక్తపోటు అదుపులో ఉందని అక్కడి శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇలా అనేక చోట్ల పరిశోధనలు పరిపరి విధంగా సాగుతున్నాయి. శరీరాన్ని,మనసును అదుపులో ఉంచుకుంటే అన్ని రోగాలు అదుపులో ఉంటాయి. మన భారతీయ జీవన విధానం, యోగాభ్యాసం,ధ్యానం, కళలను అర్థం చేసుకొని, ఆస్వాదిస్తూ, సాధన కొనసాగిస్తే రక్తపోటు నియంత్రణలో భారతదేశం ప్రపంచంలో ఎప్పటికీ అగ్రగామిగా నిలుస్తుంది.

ఈ యజ్ఞంలో స్వయం క్రమశిక్షణే కీలకం.

# బాల్యంలోనే నటుడైన మాధవపెద్ది సత్యం

**జననం: 1923మే 11**
**మరణం: 2000 డిసెంబరు 18**



గాయకుడు కావచ్చు, నటుడు కావచ్చు. వారికి పరిధులు ఉంటాయి. వాటికి లోబడి గాత్రం వినిపిస్తారు లేదా వాచకం పలికిస్తారు. కొన్ని రసాలను వెలువరించటంలో సిద్ధహస్తులని పించుకుంటూ ఉంటారు. కొన్నింటి విషయంలో విఫలమవు తుంటారు. అరవై ఏళ్ల క్రితం ఒక సినిమాలోని పాట ఆబాలగోపాలాన్ని అలరించింది. ఆనందపారవశ్యంలో ముంచింది. చండశాసనుడైన రాక్షస పుత్రుడు తన ముందున్న షడ్రసోపేత పిండి వంటలను తిలకిస్తూ, వర్ణిస్తూ, స్వాహా చేస్తూ పాడిన పాట శ్రోతల స్మృతి పథం నుంచి తొలగిపోదు. అదే "వివాహ భోజనంబు/వింతైన వంటకంబు" అంటూ ఆ అసుర పుత్రుడు అక్కడి వంటకాలను వర్ణిస్తూ పాట పాడుతుంటే, ఒకటి రెండు వంటకాలు ఆ సంగీత మాధుర్యానికి మైమరచిపోయి వాటికవే ఆ అసురుని నోటిలోకి వెళ్ళిపోతాయి. ఈ పాట, ఈ సన్నివేశం అక్కడున్న పిండివంటలకు ప్రతిరూపమనిపించవచ్చు లేదా హాస్యానికి ప్రతిపదార్థమనిపించవచ్చు. అది "ఆ గాయకుని గొప్పతనం" అని అంగీకరించాల్సిందే! అదే గాయకుడు కొంత కాలం తర్వాత రథ సారథి వేషం ధరించి అశ్వములను అదిలిస్తూ, చెర్నాకోల ఝుళిపిస్తూ "భళి భళి ఓ దేవా! బాగున్నదయా నీ మాయ" అంటూ నర్మగర్భంగా పాడిన పాట రథంలో ప్రయాణిస్తున్న వారికి అర్థం, పరమార్థం అంతుపట్టక తల్లడిల్లటం చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఈ రెండు పాటలు 'మాయాబజార్' చిత్రంలోనివి. విభిన్న అంశాలపై, విభిన్న పోకడలతో ఈ రెండు పాటలను ఆలపించింది, అలరించింది మాధవపెద్ది సత్యం. మాధవపెద్ది సత్యం 1923 మే 11న జన్మించారు. గుంటూరు జిల్లాలోని బ్రాహ్మణకోడూరు వీరి జన్మస్థలం. తల్లి తండ్రి నరసయ్య. వీరి కుటుంబంలో నటులు, గాయకులు ఎక్కువమంది ఉండేవారు. నరసయ్య స్వాతంత్ర్య సమరయోధుడు. స్వాతంత్ర్య సంబంధిత ఉద్యమాలలో ఎక్కువగా పాల్గొంటూ ఉండేవారు. ఆ కారణంగా కొడుకు చదువు సంధ్యల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపేవారు కాదు. వీరి కుటుంబంలో సత్యనారాయణ అనే నటుడుండే వాడు. ఆయన మంచి గాయకుడు కూడా. సత్యానికి అతనితో సాన్నిత్యం పెరిగింది. అతనితో కలిసి పాటలు పాడటం అలవాటయింది. ఆ రోజుల్లో నాటకాలకు మంచి ఆదరణ ఉండేది. నటులంటే గౌరవం ఉండేది. గాయకులను మరింత గౌరవించేవారు. బాల్యంలోనే ఈ విషయాలను గమనించిన, గ్రహించిన సత్యం, చదువును ప్రక్కన పెట్టి పాడటం, నటించటం నేర్చుకున్నారు. పన్నెండవ ఏట నుంచి నాటకాల్లో నటించటం మొదలుపెట్టారు. మంచి గుర్తింపు పొందారు. వీరి ప్రతిభకు బొంబాయిలో మంచి గుర్తింపు వస్తుందని కొందరు చెప్పటంతో అక్కడకు వెళ్ళాడు. వై.వి. రావు సంస్థలో నెల జీతంపై కుదిరి, అక్కడి వారు చెప్పిందల్లా చేసి సినీరంగంలోని లోటుపాట్లను అవగతం చేసుకున్నారు. శ్రమ ఎక్కువైనా అక్కడ వచ్చే ఆదాయంతో కడుపు నిండటం కష్టమైంది. పస్తులు తప్పాలంటే ఇంటికి పోయి నాటకాలు వేసుకోవటమే శరణ్యమనే నిశ్చయానికి వచ్చారు. ఆ దశలోనే సుబ్బరామన్ అనే సంగీత దర్శకునితో పరిచయమైంది. ఇంటికి రాకుండా మద్రాసు చేరారు. సుబ్బరామన్ సంగీత దర్శకత్వం వహించిన "లైలా మజ్ను" చిత్రానికి 1949లో మొదటి పాట "మనుచే గాతా ఖుదా తోడై" అనే పాటను ఘంటసాల వెంకటేశ్వరరావు, పిఠాపురం నాగేశ్వరరావులతో కలిసి పాడారు. అక్కడా అచ్చి రాలేదు. విజయవాడకు మకాం మార్చారు. సత్యంలోని నటన, గాత్రం పసికట్టిన ఒక సంస్థ ఆయన్ని తీసుకుంది. 1950లో 'షావుకారు" చిత్రం నిర్మిస్తూ సత్యంకు 'పిచ్చాన తాత' వేషం వేయించి తత్వాలు పాడించిందా సంస్థ. అవి సత్యం ప్రత్యేకతను వెలువరించి, ప్రాధాన్యతను చాటి చెప్పాయి. అటు తర్వాత ఆయనకు విరామం లేకుండా పోయింది పగలు, రాత్రిళ్ళు. పాట ఏదైనా కావచ్చు. భాష ఏదైనా కావచ్చు. భావం చెడకుండా గానం చేసి శ్రోతలను రంజింపచేయటం సత్యంలోని ప్రత్యేకత. ఆయన ఒక్కరే గాని, వారిలోని కంఠం రెండు అనిపిస్తాయి. ఒకటి ధాటిగా, దాడిగా, వాడిగా వినిపిస్తుంటుంది. మరొకటి మృదువుగా, సుళువుగా, సుమధురంగా వినిపిస్తుంది. అందువల్లనే అక్కినేని నాగేశ్వరరావుకు 'సరస సల్లాప'పు పాటలు, నందమూరి తారక రామారావుకు 'విరహ' గీతాలు ఆలపించ గలిగారు. శ్రోతల్ని అలరించ గలిగారు. తెలుగు తెరపై వెలుగులు విరజిమ్మిన అగ్రశ్రేణి నటులందరికీ సత్యం తన గాత్రం పంచారు. "మంజరి", "మాయాబజార్", "మనోహర", "దక్షయజ్ఞం", "రాజమకుటం" లాంటి సినిమాల్లో వారు నటుడుగా కూడా కనిపిస్తారు. వారి గాత్రం తెలుగు పాటలకే పరిమితం కాలేదు. హిందీ, తమిళం, కన్నడం, మలయాళం భాషా చిత్రాల్లో కూడా పాటలు పాడిన బహు భాషా జ్ఞాని. వారు కొన్ని సినిమాల్లో పాటల ద్వారా వినిపించిన భావ పరంపర నిజ జీవితంలో కూడా కనిపిస్తాయి. 1964లో విడుదలైన "రాముడు భీముడు" చిత్రంలో "సరదా సరదా సిగిరెట్టు/ఇది దొరల్ తాగు సిగిరెట్టు" అనే పాట వారి నిజ జీవితానికి అద్దం పడుతుంది. అలానే 1962 నాటి "కులగోత్రాలు" చిత్రంలో పాడిన "అయ్యొయ్యో చేతిలో డబ్బులు పోయెనే/జేబులు ఖాళీ ఆయెనే" అనే పాట కూడా వారి జీవితంలో భాగమే. ఎందుకంటే ఖాళీ సమయాల్లో స్నేహితులను లేదా బంధువులను లేదా కుటుంబీకులను చుట్టూ కూర్చోబెట్టుకుని పేకముక్కలు కలుపుతూ చుట్ట కాల్చటం వారి హాబీగా చెప్పుకునేవారు వారి అనుయాయులు.మాధవపెద్ది సత్యం 2000 డిసెంబరు 18న మరణించారు.

**- దాసరి ఆళ్వారస్వామి**

# చేనేతకు చేయూత అవసరం

సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారత దేశంతో చేనేత విడదీయలేని బంధం అను బంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయత సాంస్కృతిక కళలలో ముఖ్యమైనదై, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత ప్రపంచంలో అతి కొద్ది దేశాలకు మాత్రమే కళ దేశానికి గర్వకారణం. స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సము పార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నం పై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు.భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న రోజులలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో, స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటి సారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలోని టౌన్ హాల్లో సభ్యులంతా కలిసి ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతో పాటు దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపు నిచ్చారు. భారతీయ చేనేతకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ప్రపంచంలో అతి కొద్ది దేశాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. పురాతన కాలంనుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచమంతా ఎగుమతులు చేయబడేవి. భారత దేశంలో అతి భారత ప్రాచీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు, పోషించి, డబ్బు తెచ్చిన, వందల ఏళ్ల క్రితం నుంచీ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో ఇక్కడి వస్త్రాలు యూరప్ కు ఎగుమతి అయిన ఆధారాలు ఉన్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం హంస డిజైన్ లో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టులో కైరో నగరంలో లభ్యమయాయి. కాలక్రమేణ బ్రిటిష్ పాలనలో, తర్వాత పారిశ్రామీకరణలో భాగంగా ఈ రంగం బాగా దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘన చరిత్ర ఉన్న దేశం మనది. తర తరాలుగా చేనేత కుటుంబాలలో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం ఇప్పటికీ కనిపిస్తుంది. ప్రముఖ చేనేత్త కేంద్రాలలోని గ్రామాలలో, ఉపాధి విషయంలో వ్యవ సాయం తరువాత చేనేతది రెండవ స్థానం. కుటీర పరిశ్రమ కింద కోట్లాది మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నది. వీరు మగ్గాల మీద నేసిన వస్త్రాలు దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20%కు పైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలతో 90% పైగా భారత దేశంలో నేయ బడతాయి. భారత దేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలు ఉన్నాయని అంచనా. 2008, ఆగస్టు 7న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారధ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, ఆవశ్యకతను వివరిస్తూ, స్వదేశీయం సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. 2012, ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్ ఘాట్ లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖమంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికం చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రభుత్వాల అంగీకారంతో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. 2015,ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో అధికారికంగా ప్రకటించారు. చేనేత పరిశ్రమ నేడు కుంటు పడింది.అనేక లోటుపాట్ల కారణంగా గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడి సరుకు



అందుబాటులో లేకపోవడం దారం, నూలు, చెట్ల పూల రంగులు కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్ళాల్సి రావడం ముడి సరుకు ధరలు పెరుగుదల- కాటన్ /నూలు, సిల్క్, జనప ధరలు పెరగడం, ఎరువులు, పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపా యాలు, పెట్టుబడులు లేకపోవడం, ఎన్నో ప్రాంతాలలో పరిశ్రమ కనీస అవసరాలైన నీరు, స్థలం, విద్యుత్తు కూడా అందు బాటులో లేని స్థితి. రంగులు డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్ళు రిస్క్ లేకుండా వ్యాపారం చేయాలను కోవడం కారణం. మార్కెట్ల సదుపాయాలు లేకపోవడం వల్ల చేనేత పరిశ్రమకు పేటెంట్ హక్కులు లేకపోవడం వల్ల రక్షణ లేదు. అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్ళు చేస్తున్నారు.లాక్ డౌన్ మరింత ప్రమాదంలోకి తోసింది. చేనేత, మరనేత రంగాలు ఇప్పుడు ఇదే ఇబ్బందుల్లో ఉన్నాయి. బతుకమ్మ కోసం మహిళలకు ప్రభుత్వం చీరెలు అందించే పని కి సిరిసిల్ల నేత కార్మికులకు బాధ్యత అప్పగించి ప్రోత్సహిస్తున్నది. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయించారు. ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడం తో పాటు, ప్రతీ భారతీయుడు తాను కొనే దుప్పట్లు, తువాళ్ళు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో, కనీసం 15-20% చేనేత తయారీలు చేనేత వాడగలిగితే, మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మన గలుగు తుంది. చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించ గలుగుతాయి.

# మలేరియా వ్యాధి పట్ల అవగాహన అవసరం

**- మే 13... సర్ రోనాల్డ్ రాస్ జయంతి**

ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం అత్యవసరం. మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. సర్ రోనాల్డ్ రాస్ (13 మే, 1857-16 సెప్టెంబర్, 1932) బ్రిటిష్ వైద్యుడు, శాస్త్రవేత్త. ఆయనకు మలేరియా పారసైట్ జీవిత చక్రానికి చెందిన పరిశోధనకు 1902లో వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేయబడింది. 1897లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరి యా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కొనే పద్ధతికి పునాది వేసింది. భారతీయ వైద్య సేవలో 1881లో ప్రవేశించి 25 సంవత్సరాలు పని చేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు. 1895 మార్చి 20న ఆయన లండన్ నుండి బయలుదేరి, ఏప్రిల్ 24న సికింద్రాబాదు చేరాడు. కస్టమ్ ఆఫీసులో తన సామాను క్లియర్ కావడానికి ముందే, అతను నేరుగా బొంబాయి సివిల్ హాస్పిటల్ కి వెళ్లి, మలేరియా రోగుల కోసం వెతుకుతూ రక్త నమూనాలు సేకరించడం ప్రారంభించాడు. రాస్ మే 1895లో దోమల కడుపు లోపల మలేరియా పరాన్నజీవి ప్రారంభ దశలను గమనించి నప్పుడు తన పరిశోధ నలో మొదటి ముఖ్యమైన అడుగు వేశాడు. 1896 జూన్‌లో ఆయనను సికింద్రాబాద్‌కు బదిలీ చేశారు. రెండు సంవత్సరాల పరిశోధన వైఫల్యం తరువాత, జూలై 1897 లో అతను సేకరించిన లార్వా నుండి 20 వయోజన "గోధుమ" దోమలను సంవర్ధనం చేయగలిగాడు. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. రొనాల్డ్ రాస్ భారతదేశం లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరాలో జన్మించాడు. ప్రస్తుతం "మినిస్టర్స్ రోడ్"గా పిలిచే రహదారిని 2000 సంవత్సరం వరకు "సర్ రోనాల్డ్ రాస్ రోడ్" అనేవారు. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి



చెందుతుంది. పరాన్నజీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తు న్నాయి. ప్లాస్మోడియం" అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగజేస్తాయి. అందులో ... ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మో డియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్,ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి. దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్ర రక్తకణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్నజీవులు విభజన చెంది చిట్లిపోతాయి. దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘ శ్వాస, రక్తలేమి చిహ్నాలు మరియు స్పృహ కోల్పోవడం జరుగుతుంది. చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతు లు, విరేచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందించవచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కో పిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటీ టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు. 1946నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయ్యింది. 1953లో 7 కోట్ల పైగా ప్రజలు మలేరియా బారిన పడ్డారు. 8 లక్షల వరకు మరణాలు అందువలన సంభవించాయి. అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారిస్తారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గీంసా ద్రావకం వేస్తారు. దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) కింద మలేరియా జీవులను చూడ గలుగుతారు. మలేరియా బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే.. వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించడం మేలు. దోమలు ఉండకుండా చూసుకోవాలి. ఇందు కోసం పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతి రోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడం వల్ల దోమలు రాకుండా ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం. తద్వారా రోగ నిరోధక వ్యవస్థ బలోపేతమై, రోగాల బారిన పడకుండా ఉంటాం. వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి. అధిక ప్రొటీన్లు ఉన్న పాలు పెరుగు, మజ్జిగ మలేరియా వ్యాధి ఉన్న వారు కణజాలాన్ని అధికంగా కోల్పోవడం వలన మలేరియా ఉన్నవారు తమ ఆహార ప్రణాళికలో ప్రొటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రోటీన్ మరియు అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహద పడతాయి. అధిక ప్రొటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్, గుడ్లు మొదలైనవి తీసుకోవాలి. ఎలాక్ట్రోలైట్స్ మరియు నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్న వారిలో సర్వ సామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరి నీరు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్ రూట్, క్యారె ట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్ల విటమిన్ ఎ,విటమిన్ సి.సమృద్ధిగా కలిగిన బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్లయిన నారింజ, బత్తాయి, ద్రాక్ష, అనాసపనస, నిమ్మ మొద లైన ఆహార పదార్థాలతో పాటు బి-కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.



**-రామ కిష్టయ్య సంగన భట్ల**

# రాజానగరం అసెంబ్లీ బరిలో 12 మంది

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జక్కంపూడి - కూటమి అభ్యర్థి బత్తుల మధ్య ప్రధాన పోటీ

## ప్రజాకోర్టులో గెలుపు ఎవరిదో ?- భారీ మెజారిటీ లక్ష్యంగా ఇరువురిలో ధీమా





**కోరుకొండ, మే 12 (ఆంధ్రపత్రిక) :** సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం బరిలో 12 మంది నిలిచారు. సోమవారం జరిగే పోలింగ్ జూన్ 4 వ తేదీ అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణల ప్రధాన పోటీ జరుగుతోంది. వీరిద్దరితో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముండ్రు వెంకట శ్రీనివాస్, మరో 9 మంది వివిధ పార్టీలకు చెందిన, అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను, వైయస్సార్ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రజలను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ 99 శాతం అమలు చేసిన ఘనత తమకే దక్కుతుందని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. జక్కంపూడి రాజా తరఫున ఆయనతో పాటు ఆయన సతీమణి రాజశ్రీ, సోదరుడు గణేష్, తల్లి జక్కంపూడి విజయలక్ష్మి, వైయస్సార్ పార్టీ నాయకులు ప్రచారం సాగించారు. ప్రత్యర్థి ప్రతికూల అంశాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టో అంశాలు ప్రచారం చేయడంతో పాటు, స్థానిక ఎమ్మెల్యే ప్రతికూల అంశాలను ఆరోపణాస్త్రాలుగా తన ప్రచారాన్ని సాగించారు. బలరామకృష్ణతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ఆయనకు అనుకూలంగా ప్రచారం సాగించారు. ఆరోపణలు ప్రత్యారోపణలతో కొద్ది రోజులుగా సాగుతున్న ఇరు ప్రధాన పార్టీల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసినప్పటికీ, ఎవరి వ్యూహాలు వారు కొనసాగిస్తూ, సోమవారం జరిగే ప్రజాతీర్పు కోసం సిద్ధమై బరిలో నిలిచారు. గతం కంటే మెజారిటీ సాధిస్తామని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మరింత ధీమాగా ఉండగా, నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో మెజారిటీ సాధిస్తామని బలరామకృష్ణ ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర పార్టీ అభ్యర్థులు తమ ప్రచారాన్ని సాగించారు. ప్రజాకోర్టులో గెలుపు ఎవరిదో వేచి చూడాల్సిందే.

### నేడే రాజానగరం నియోజకవర్గంలో పోలింగ్

# ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### రిటర్నింగ్ అధికారి ఏ. చైత్రవర్షిణి






**కోరుకొండ, మే 12 (ఆంధ్రపత్రిక) :** సార్వత్రిక ఎన్నికలు -2024లో భాగంగా రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లు మే 13వ తేదీన సోమవారం నిర్వహించే పోలింగ్ లో తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ చైత్రవర్షిణి అన్నారు. ఆధివారం స్థానిక ఇంజినీరింగ్ వర్కషాపు నన్నయ్య యూనివర్శిటీ, వెలుగుబందలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందిని బస్సుల్లో వారి విధులు నిర్వహించే పోలింగ్ కేంద్రాలకు పంపించారు. ఈసందర్భంగా ఆర్వో చైత్రవర్షిణి మాట్లాడుతూ, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గంలో 137 లోకేషన్లలో 216 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొ న్నారు. ఈపోలింగ్ కేంద్రాల్లో 2,16,491 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 20 రూట్ అధికారులు, 20 సెక్టార్ల అధికారులు నియమించడం జరిగిందన్నారు. 235 మంది పి ఓలు, 228 మం ది ఎ పి ఓ లు, 911 మంది ఇతర సిబ్బందిని నియమించామని, పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వెబ్ కాస్టింగ్ పోలీస్ బందోబస్తు పక్కా ప్రణాళికతో సిద్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా 55 మంది సూక్ష్మ పరిశీలకులు, పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తారని, 216 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటుచేయడం జరిగిందని పేర్కొన్నారు.

### ఏ పాత్రనైనా అవలీలగా పోషిస్తా..

### టాలీవుడ్ నటీమణి ధనీబోస్



**హైదరాబాద్,మే 12 (ఆంధ్రపత్రిక) :** గత పదేళ్ళ క్రితం కలకత్తా చిత్ర పరిశ్రమలో అరంగేట్రం చేసిన ధనీబోస్ ఎటువంటి పాత్రలో అయినా ఛాలెంజ్ తీసుకుని ప్రేక్షకులను మెప్పించగలిగిన అరుదైన నటి. హిందీ, బెంగాలీ చిత్రాల్లో నటించిన ఈ నటీమణి ధనీబోస్‌కు తెలుగు చిత్రాలంటే మక్కువని, తెలుగు చిత్రాల్లో నటించడానికి ఎటు వంటి ప్రతిభావంతమైన పాత్రనైనా తాను నటించి మెప్పించగలనని విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధనీబోస్ మాట్లాడుతూ, అందం, అభినయం, చొరవ కలిగిన ఈ నటీమణి తెలుగు చిత్రాల్లో ఉన్న టెక్నాలజీ అంటే తనకు ఇష్టమని, తెలుగు వారి ఖ్యాతి అంతర్జాతీయంగా గడించారని అటువంటి తెలుగు చిత్రాల్లో నటించడం తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాఖీబంధన్, జి బంగ్లాలో జమాయిరాజ, సన్‌బంగ్లాలో సిమనా పేరియే, కలర్స్ బంగ్లాలో అలై బహుబాన్ బహరా వంటి ఎన్నో చిత్రాల్లో అవలీలగా నటించి మెగా సీరియల్స్, ఓటీపీ సీరియల్స్‌లో నటించిన ఈ నటీమణి సూపర్‌డూపర్ హిట్ అయిన రహస్య బేడీ బసబ్, మిషా బొహెరే పకి వంటి చిత్రాల్లో నటించిన ఈ నటి పలు నేషనల్ బ్రాండ్స్ యాడ్స్‌లో జైపాన్, ఎస్యూర్, కిన్నర్ కిన్నరి వంటి ప్రత్యేక యాడ్స్‌లో నటించింది. ఇటీవల రేడియో అనే చిత్రంలో విశేష పాత్ర పోషించి మెప్పు పొందిన ఈ నటీమణి తెలుగు చిత్రాల్లో విశేషంగా సక్సస్ అవగలదని ఆకాంక్షిద్దాం.

# అరకులోయ ఎన్నికల సామగ్రి తరలింపు విజయవంతం

### 1786 మంది అధికారులు సిబ్బంది ఎన్నికల విధులకు హాజరు -డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు సంపూర్ణం-రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్




**అరకులోయ, మే 12 (ఆంధ్రపత్రిక) :** అరకులోయ ఎన్నికల సామగ్రి తరలింపు విజయవంతమైందని అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఈవీఎంల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఉదయం 6:30 గంటలకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, సాధారణ పరిశీలకులు కె. వివేకానందన్, సమక్షంలో రిటర్నింగ్ అధికారి బి .అభిషేక్ స్ట్రాంగ్ రూములను తెరిచి ఈవీఎంల పంపిణీ ప్రారంభించారు. మధ్యలో ఒక గంట వర్షం అంతరాయం కలిగించినా మధ్యాహ్నం ఒంటిగంటకు ఇవి ఎం పంపిణీ ప్రక్రియను నిర్విఘ్నంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందిని తరలించడానికి 48 బస్సులు, 88 జీపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.1786 మంది అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని చెప్పారు. 98 శాతం సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గంలో 2.47 లక్షల మంది ఓటర్లు ఉన్నారని వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసా మన్నారు. బస్సులోకి ఎక్కి ఎన్నికల సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏజెన్సీలోని విభిన్న పరిస్థితులు కారణంగా ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగించాలన్నారు. ఏజెన్సీలో ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉండవని నిర్భయంగా పోలింగ్ ప్రక్రియను పూర్తిచేసి సాయంత్రం ఏడు గంటలకు చేరుకోవాలని సూచించారు. సెక్టార్ అధికారులు పోలింగ్ సిబ్బంది సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, తహసిల్దార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### రాజానగరం నియోజకవర్గంలో...

# భారీ పోలీసు బందోబస్తు 144 సెక్షన్ అమలు

### ఉత్తర మండల డీఎస్పీ కె శ్రీనివాసులు




**కోరుకొండ, మే 12 (ఆంధ్రపత్రిక) :** రాజానగరం నియోజకవర్గంలో సోమవారం సార్వత్రిక ఎన్నికలకు జరిగే పోలింగ్ ప్రక్రియకు అంతా సిద్ధమయింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజమహేంద్రవరం ఆర్డీవో చైత్రవర్షిణి పర్యవేక్షణలో రాజానగరం నియోజకవర్గంలో కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాలకు పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు. పోలింగ్ సిబ్బంది ఆయా గ్రామాలలో పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు ఉత్తర మండల డిఎస్పీ కే శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ, ఒక అడిషనల్ ఎస్పీ, ఒక డీఎస్పీ, ఆరుగురు సిఐలు, ఏడుగురు ఎస్సైలు, 150 మంది సివిల్ ఫోర్స్, 200 మంది పారామిలిటరీ, అదేవిధంగా 500 మంది అంగన వాడి, ఎన్ ఎస్ ఎస్ సిబ్బంది బందోబస్తు చర్యల్లో పాల్గొంటారన్నారు. సెక్షన్ 144 అమలు చేసి, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళల ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. సమస్యాత్మక గ్రామాలు, అత్యంత సమస్యాత్మక గ్రామాలలో మరింత కట్టు దిట్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.

# నేడు సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు

### -పోలింగ్ కేంద్రాలకు ఏవీఎంలు



**ఎమ్మిగనూరు. మే 12 (ఆంధ్రపత్రిక) :** నేడు జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల రిటర్నంగ్ అధికారి చిరంజీవి పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో భద్ర పరిచిన నియోజకవర్గం సంబంధించిన 272 పోలింగ్ కేంద్రాల ఏవీఎంలను. సామాగ్రి లను సంబందిత పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. నియోజకవర్గంలో 272 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది 1250 మందిని ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు. విద్యుత్. టాయిలెట్లు వివిధ రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు సుమారుగా పోలీసులు 300 మందిని బందోబస్తును డిఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పట్టణ సీఐ మధుసూదన్ రావు, రూరల్ సి ఐ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# మండలంలో పోలింగ్‌కు సిద్ధం



**ఆగిరిపల్లి మే,12 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం లో 59 పోలింగ్ బూతులలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వారికి మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేశామని, లైన్ లో నుంచున్నవారికి టెంట్ సౌకర్యం ఏర్పాటు చేశామని, పోలింగ్ బూతులలో పరి శుభ్రత ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో శామ్యూల్ తెలిపారు, ఆగిరిపల్లి ఎంఆర్ఓ మృత్యుంజయరావు మాట్లాడుతూ మండలంలో 50, 236 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, అందులో పురుషులు 24 784, స్త్రీలు 25,452 అని ఈనెల 13న (సోమవారం) ఉదయం 5 గంటల 30 నిమిషాలకు మాక్ పోల్ జరుగుతుందని తరువాత ఉదయం7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. వికలాంగులకు వీల్ చైర్స్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆగిరిపల్లి ఎస్ ఐ సురేంద్ర కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ బూతులు వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని, ఈవీఎంలకు తగిన భద్రత కల్పించామని, ఎన్నికల కమిషన్ రూల్స్ అనుసరించి నడుచుకుంటామని, ప్రజలు ప్రతి ఒక్కరూ శాంతియుతంగా అప్రమత్తంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పూనుకోవద్దని, ఎటువంటి ప్రలోభాలకు లొంగ వద్దని, అందుకు దగ్గర విరుద్ధంగా జరిగితే ఏమాత్రం సహించబోమని తెలిపారు .

నూజివీడు డిప్యూటీ డిఎం హెచ్వో డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూతు వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని అందులో ఒక ఏఎన్ఎం, ఒక ఆశ వర్కర్ ఉంటారని అవసరమైన మందులు, ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

### మందడ గ్రామంలో బాధిత రైతాంగ పోరాట వేదిక ఆధ్వర్యంలో

# బాధిత రైతులు గర్జన సభ తీర్మానాలు



**అమరావతి, మే 12 (ఆంధ్రపత్రిక) :** అమరావతి నిర్మాణాలను తక్షణం కొనసాగించాలి.అమరావతి రైతులపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలి, హఠన్మరణం చెందిన బాధిత రైతులు వారణాలపై కేంద్రం సిబిఐ విచారణ చేసి నమోదు చేసి ఎఫ్ఆర్ఐ నమోదు చేసి చనిపోయిన కుటుంబాలకు 20 లక్షలు చెప్పున చెల్లించాలి. 3, 4న్నర సంవత్సరాలలో అమరావతిలో ఉన్నది. దాన్ని ఖండిరచాలి. కేంద్ర హెూంమంత్రి తక్షణం ఒక కమీషన్ వేసి అమరావతి కట్టడాల పడావుపై, రైతులపై దౌర్జన్యంపై తదితర చర్యలపై న్యాయ విచారణ జరిపించాలి. అమరావతి రైతులకు తక్షణం కౌలు చెల్లించాలి. పోలవరం తదితర ప్రాజెక్టులు తక్షణం నిర్మించాలి.పోలవరం బాధిత రైతులు నష్ట పరిహారం చెల్లించాలి.తెలంగాణా నుండి కలిపిన 7 మండు విద్యా, వైదనం, ఉపాది అవకాశం, వాణిజ్య విద్యా, భూములు రైతులకు కల్పించాలి. ఉత్తరప్రదేశ్ : 'హత్యాస్ జిల్లాలో కంగోమాలో 5000వేల ఎకరాలకు చెందిన రైతులకు ఏళ్ళ క్రితను ఈ పట్టాలిచ్చినారు. 2008 సం.. నుండి ప్రభుత్వాలు అటవీ భూమి పేర ఖాళీ చేయ ప్రయచడం ఆపాలి. తక్షణం పట్టాలివ్వాలి, కా తెలంగాణాలో సీతారాం పోజెర్స్, మంచంద నవల్ల తది తర బాధిత రైతులకు 2013 ప్రకా ఆమే పరిహారాలెక్కలు నట్టి చెల్లించాలి.

# ఘనంగా జరిగిన జగద్గురు జయంతి వేడుకలు





**ఆగిరిపల్లి, మే12 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి గ్రామంలో శ్రీ శోభనాద్రి లక్ష్మి నృసింహ స్వామి వేద శాస్త్ర పాఠశాలలో వేద విద్యార్థులు ఈరోజు జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి 791 వ జయంతి వేడుకలను శాస్త్రోక్తంగా జరుపుకున్నారు. వివరములలోకెళ్తే ఉదయం వేద శాస్త్ర పాఠశాలలో శంకరాచార్యులు వారికి పూజా కార్యక్రమ ములు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో వేద విద్యార్థులు, ఘనా పాఠీలు పాల్గొన్నారు. అనంతరం చతుర్వేద పారాయణ జరిగింది .ఈ కార్యక్రమం అంతయు పాఠశాల కన్వీనర్ సూరి శర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఆగిరిపల్లి మండలం విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఆగిరిపల్లి లోని బస్టాండ్ సమీపంలో పొగడ చెట్ల మండపం వద్ద శంకరాచార్యుల వారికి పూజా కార్యక్రమములు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆగిరి పల్లి లోని మాడవీధులలో గ్రామోత్సవం నిర్వహించి ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అరిగే పిచ్చియాచారి కార్యదర్శి బట్ట వరప్రసాద్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

## - జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడి



**గూడూరు,మే, 12 (ఆంధ్రపత్రిక):** మే-13 న జరగనున్న అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల కొరకు తిరుపతి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్ వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని సాంకేతిక కారణాలతో ఈవీఎం మిషన్లు పనిచేయకపోతే వెంటనే సరి చేసేలా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. .గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ విచ్చేశారు. గూడూరు ఆర్ఓ కిరణ్ కుమార్ ఎన్నికల ప్రక్రియలో తీసుకున్న చర్యలను వివరించారు .కలెక్టర్ ఎన్నికల సిబ్బంది వద్దకు వచ్చి ఎన్నికల నిబంధనలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఎన్నికల సామాగ్రి పంపిణీ పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి 6 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ ఉంటుందని ఈవీఎం మిషన్ సాంకేతిక కారణాలతో నిలిచిపోతే త్వరితగతిన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉందని పోటీ చేసే అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన వారందరూ తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు .

## తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి

# శరణాగతి మోక్షానికి మార్గం

### - ప్రముఖ పండితులు కె.సేతురామన్

**తిరుమల,మే, 12 (ఆంధ్రపత్రిక):** కర్మ, జ్ఞాన, భక్తి యోగాల కంటే శ్రీ వేంకటేశ్వరస్వామివారి శరణ గతి మోక్ష మార్గానికి సులభమయన పద్ధతి అని అహోబిలంకు చెందిన ప్రముఖ పండితులు కె. సేతు రామన్ తెలిపారు. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు శనివారం రెండో రోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా శ్రీ కె.సేతురామన్ ' శ్రీ రామానుజాచార్యులు - శరణాగతి గద్యం' అనే అంశంపై ఉపన్యసిస్తూ శ్రీరామానుజులు విశిష్ట అద్వైత్య సిద్ధాంతాన్ని తొమ్మిది గ్రంథాలుగా రాసారని, అందులో శరణాగతి గద్యం, శ్రీరంగ గద్యం, వైకుంఠ గద్యాలైన మూడు గ్రంథాలు వాక్య రూపంలో వున్నట్లు చెప్పారు. ఇందులో శ్రీరంగనాథుని సన్నిధిలో భక్తులందరి తరపున శ్రీ రామానుజార్యులు భగవంతుని శరణు కోరడం శరణాగతి గద్యం, శ్రీ రంగనాథుడు, శ్రీరామానుజాచార్యులకు మధ్య సంభాషనాను శ్రీరంగ గద్యం, నేరుగా భగవంతుని ఆశ్రయించడం తెలియనివారు శ్రీరామాను జార్యులను ఆశ్రయస్తే చాలు మోక్షం సిద్ధిస్తుందని తెలిపే వైకుంఠ గద్యం గురించి పురాణ ఇతిహాసాల తో వివరించారు. శరణాగతిని పొందినవాళ్లను ప్రపన్నులంటారని, అట్టి ప్రపన్నులందరికీ మూల పురుషుడు శ్రీనమ్మా ళ్వార్ అని చెప్పారు.సామాన్య ప్రజలు సైతం శరణాగత భక్తితో భగవంతుని ప్రార్థిస్తే మోక్షప్రాప్తి కలు గుతుందని రామా నుజులు విస్తృతంగా ప్రచారం చేశారని వివరించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు చంద్రశేఖర భాగవతార్ బృందం హరికథ గానం భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పురుషోత్తం, పురప్రజలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోండి

### - డాక్టర్ మైథిలి



**గూడూరు,మే, 12 (ఆంధ్రపత్రిక):** సామాజిక బాధ్యతలో నిత్యం బాధ్యతతో వ్యవహరిస్తూ తమ శక్తి మేరకు సేవలందించే గూడూరు మైథి లీ హాస్పిటల్స్ యాజమాన్యం డాక్టర్ మైథిలీ రమణ బాబు దంపతులు ప్రజాస్వామ్యం లో "ఓటు హక్కు" విలువను గౌరవించే దృక్పథం తో విన్నూత్న ఒరవడికి శ్రీకారం చుట్టారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓట్లు వేస్తున్న ఓటర్లు అందరికీ మైథిలి హాస్పిటల్ వారు శుభాకంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలలో ఓట్లు వేసిన ఓటర్లకు మైథిలి హాస్పిటల్ వారు మూడు నెలలపాటు "ఓపి" మరియు ఒక సంవత్సరం పాటు "టెలి కన్సల్టెన్సీ" చూడబడునని ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ జీ. మైథిలీ మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు వజ్రాయుధం లాంటి ఓటును ఉపయోగించుకొని సరైన వ్యక్తిని ఎన్నుకోవడం ద్వారా మనము దేశానికి చాలా సేవ చేసిన వాళ్ళు అవుతామని అన్నారు. ఎవరికి అయినా ఓటు వేయొచ్చు అని అయితే మనము ఓటు హక్కును మాత్రం తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయడం వల్ల అనర్హులు, సమాజానికి చీడపురుగు లాంటి వారు ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారన్నారు. దానివల్ల మనందరం కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయండి కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోండని డాక్టర్ మైథిలీ ఓటర్ల కు పిలుపునిచ్చారు. ఓటు హక్కును బాధ్యత తో సద్వినియోగం చేసుకునే వారికి తమ హాస్పిటల్ ద్వారా ప్రత్యేక సేవలు అందించడం తమ వంతు బాధ్యత గా భావిస్తున్నట్లు మైథిలీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.

## బోగస్ ఓట్లకు ప్రయత్నిస్తే

# క్రిమినల్ కేసులు నమోదు

### తిరుపతి రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్





**తిరుమల,మే, 12 (ఆంధ్రపత్రిక):** పోలింగ్ సమయంలో ఎవరైన బోగస్ ఓట్లకు ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ఎన్నికల కేంద్రాల్లో అవాంచనీయ సంఘటనలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పోలింగ్ ప్రక్రియ ప్రసాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసామని తిరుపతి నియో జకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొ రేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ సామాన్ల పంపిణి కార్యక్ర మాన్ని తిరుపతి రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్ ఆదివారం పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్వో మీడియాతో మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకున్నామని, సోమ వారం ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ జరుగు తుంద ని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు 5:30 కి హాజరు కావాలని, వీరు ఎవ్వరూ హాజరు కాకపోతే మరో 15 నిమిషాలు చూసి మాక్ పోల్ నిర్వహిస్తామ న్నారు. మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగు తుందని, తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,02,503 మంది ఓటర్లు వున్నారని తెలిపారు. తిరుపతి అసెంబ్లీ పరిధిలో మొత్తం 274 పోలింగ్ బూతులు వున్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసామని, పోలింగ్ కేంద్రంలోను, బయట కూడా విడియోలు చిత్రికరి ంచడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, త్రాగునీరు, లైటింగ్, ర్యాంపులు, వీలు చైర్లు ఏర్పాటు చేసామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా సిబ్బంది విధుల్లో వుంటారని, అవాంచనీయ సంఘట నలు ఎక్కడైన జరిగితే చట్టప్రకారం క్రిమినలు కేసులు నమోదు చేస్తామని, ఓటర్లు తమ గుర్తింపు కార్డులతో వచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు.

తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు పంపించాల్సిన ఈవియంలను, ఇతర పోలింగ్ సామాగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బందికి అధికారులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అసెంబ్లీ నియోజకర్గం ఎలక్షన్ ఆఫీసర్లు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో నారాయణ రెడ్డి, ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ చంద్రమౌళి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పర్యవేక్షించారు.

## టీటీడీ జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి

# మే 15వ తేదీ నుండి ఆన్లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

**తిరుమల,మే, 12 (ఆంధ్రపత్రిక):** తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుం డి ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 15 నుండి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్ లైన్‌లో దరఖాస్తు ఆంగ్ల భాషలో మాత్ర మే ఉంది. విద్యార్థుల సౌకర్యార్థం యూజర్ మాన్యువల్, ఆయా కళాశాలల ప్రాస్పెక్టస్ ను తెలుగు, ఆంగ్ల భాషల్లో అందుబాటులో ఉంచారు.

**దరఖాస్తు చేసుకోవడం ఇలా:** విద్యార్థులు అడ్మిషన్.తిరుమల.ఓఆర్‌జి వెబ్ సైట్ ను ఓపెన్ చేసిన వెంటనే " స్టూడెంట్ మాన్యువల్ ఇన్ ఇంగ్లీషు' లేక స్టూడెంట్ మాన్యువల్ ఇన్ తెలుగు " రెండు బాక్స్ లు కనిపిస్తాయి. విద్యార్థులు తమకు కావాల్సిన బాక్స్ పైన క్లిక్ చేయాలి. అందులో దరఖాస్తు చేసే విధానాన్ని క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలి. అనంతరం ఇంటర్మీడియేట్ కోర్సుకు జూనియర్ ను ఎంపిక చేసుకుని క్లిక్ చేయాలి. క్లిక్ చేయగానే స్క్రీన్ పై ఇంగ్లీషు, తెలుగు అనే బాక్స్ లు కనిపిస్తాయి. తమకు కావాల్సిన బాక్స్ పై క్లిక్ చేయగానే టీటీడీ ఆధ్వర్యంలోని రెండు జూనియర్ కళాశాలల్లో ఉన్న గ్రూప్ లు, వాటి లోని సీట్లు, వాటిలో ప్రవేశానికి అర్హతలు, సీట్ల భర్తీ విధానం, మార్గదర్శకాలు తదితర వివరాలు కనిపిస్తాయి. విద్యార్థులు నమోదు చేసిన వివరాల ప్రకారం గడువు ముగిశాక వారి ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా ఆయా కళాశాలలో సీటు తాత్కాలికంగా ఆన్ లైన్ లో కేటాయించి, విద్యార్థులకు ఎస్ఎమ్ఎస్ పంపుతారు. సీటు పొందిన విద్యార్థి ధృవీకరణ పత్రాలను అధికారులు వారి సిస్టమ్ లోకి అప్ లోడ్ చేస్తారు. విద్యార్థి ధృవీకరణ పత్రాలలోని వివరాలు సరిగాలేకున్నా, ఆన్ లైన్ లో సరిపోల్చకున్నా (టాలీకాకున్న) సీటు రద్దు కావడంతోపాటు సిస్టమ్ నుండి ఆటోమేటిక్ గా సదరు దరఖాస్తు రద్దు అవుతుంది. విద్యార్థులు గడువుకు ముందే సరైన సమాచారాన్ని ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. గడువు ముగిశాక సవరణలకు అవకాశం ఉండదు. అందువల్ల విద్యార్థులు స్టూడెంట్ యూజర్ మాన్యువల్‌ను, కళాశాల ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి ఆన్ లైన్ లో జాగ్రత్తగా దరఖాస్తు చేయాలని టీటీడీ కోరుతోంది. విద్యార్థులు దరఖాస్తు నింపే సమయంలో సాంకేతిక సందేహాలు, కోర్సులలోని వివిధ గ్రూప్ లు, వసతి గృహాలు, నిబంధనలు తదితర సందేహాలను హెల్ప్ లైన్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చు. అడ్మిషన్.తిరుమల.ఓఆర్‌జి వెబ్ సైట్ ను ఓపెన్ చేయగానే స్క్రీన్ పై హెల్ప్ లైన్ నంబర్లు అనే బాక్స్ ఉంటుంది. అక్కడ క్లిక్ చేస్తే సంబంధిత అధ్యాపకుల ఫోన్ నంబర్లు ఉంటాయి. వీటి ద్వారా ఆయా అంశాలలోని సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**హిందూపురం, మే 12 ( ఆంధ్రపత్రిక ):** సాధారణ ఎన్నికలు 2024 లో భాగంగా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాట్లు, ఈవీఎం, స్ట్రాంగ్ రూములు ,డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎస్పీ ఎస్. వి మాధవ్ రెడ్డి తనిఖీ చేశారు. డీఎస్పీ కంజక్షన్, పోలీస్ సిబ్బందితో ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు ఎన్నికల విధులకు వెళ్లే ఇబ్బందికి రవాణా సౌకర్యాలు వంటి వాటిపై ఆరా తీశారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా బందోబస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు.

## ఫింగర్ ప్రింట్స్ వేసుకున్నారు...

# పింఛన్ సొమ్ము నొక్కేశారు





**తొట్టంబేడు, మే 12 (ఆంధ్రపత్రిక):** తొట్టంబేడు మండలంలోని లింగమ నాయుడు పల్లి గ్రామానికి చెందిన చిన్న గురవయ్య కుమారుడు రోశయ్యకు ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ అందజేస్తు న్నది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే నెలకు అందవలసిన పింఛన్ నగదును బ్యాంక్ అకౌంట్లో జమ చేశారు. రోశయ్యకు ఎస్బిఐ కోవనూరు బ్యాంకు అకౌంట్లో వృద్ధాప్య పింఛన్ నగదు జమ అయ్యింది. పింఛన్ నగదును తీసుకోవడానికి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహంగా ఎదురుగా ఉన్న ఓ మొబైల్ షాప్, పాత బస్టాండ్ వద్ద మొబైల్ షాపులుకు వెళ్లి తమ ఆధార్ కార్డు ద్వారా ఫింగర్ ప్రింట్ వేసి నగదు తీసుకోవడానికి రోశయ్య వెళ్లాడు. అయితే మొబైల్ షాప్ అతను లబ్ధిదారుడు రోశయ్య ఫింగర్ ప్రింట్ తీసుకొని నీ అకౌంట్లో పింఛన్ నగదు జమ కాలేదని తెలిపారు. రోశయ్య బ్యాంకు వద్దకు వెళ్లి అకౌంట్ బుక్ లో చెక్ చేసుకున్నారు. వృద్ధాప్య పింఛన్ 3000 జమ అయ్యి, విత్ డ్రా కూడా అయినట్లుగా బ్యాంక్ పాస్ బుక్ లో ఉండడంతో కంగుతున్నాడు. తను పింఛన్ నగదు తీసుకోకుండానే విత్ డ్రా అయినట్లు తెలియడంతో బాధితుడు రోశయ్య మొబైల్ షాప్ వద్దకు వెళ్లి తమ వద్ద ఫింగర్ ప్రింట్ పెట్టుకుని మీరే పింఛన్ నగదును తీసుకున్నారని వెళ్లి ప్రశ్నించారు. దీనికి మొబైల్ షాప్ వారు సమాధానం చెప్పకుండా నీ పింఛన్ ఏమైందో మాకు తెలియదని సమాధానం చెబుతున్నారని బాధితుడు రోశయ్య తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ప్రాధేయపడుతున్నాడు.

## శ్రీవారి ఆలయంలో ఘనంగా

# భాష్యకారుల సాత్తుమొర





**తిరుమల, మే 12 ( ఆంధ్రపత్రిక ):** తిరుమల శ్రీవారి ఆల యంలో ఆదివారం భాష్యకార్ల సాత్తుమొర ఘనంగా జరిగి ంది. శ్రీరామానుజులవారు జన్మించిన వైశాఖ మాస అరుద్ర నక్షత్రాన్ని పురస్కరి ంచుకుని ప్రతి ఏటా భాష్యకార్ల సాత్తుమొర నిర్వహి స్తారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ భాష్యకార్ల వారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత నడకదారిలోని శ్రీ భాష్యకార్ల సన్నిధిలో వైభవంగా అభిషేకం చేపట్టారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారిని ఒక తిరుచ్చిపై, శ్రీభాష్యకార్లవారిని మరో తిరుచ్చిపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత ఆలయం లో విమాన ప్రాకారం చుట్టూ ప్రదక్షిణ అనంతరం రాత్రి 7.30 నుంచి 9.30 గంటల వరకు భాష్యకార్లవారి సన్నిధిలో సాత్తు మొర నిర్వహించారు. ప్రత్యేక ఆభరణాలతో సల్లింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి

# వెండి కిరీటం విరాళం



**శ్రీకాళహస్తి, మే12 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కు శ్రీకాళహస్తి వాస్తవ్యులు వెంకటేశ్వర్లు , కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి 2 (రెండు) కేజీల 318 గ్రాముల బరువుతో సుమారు రూ.2,25,000 విలువ గల వెండి కిరీటాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు , దేవస్థానం ఈవో నాగేశ్వరావు ఆధ్వర్యంలో దేవస్థానానికి విరాళంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాస్తవ్యులు వెంకటేశ్వర్లు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి వెండి కిరీటాన్ని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు డిప్యూటీ ఈవో ఏకాంబరం , దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప తాత్వికవేత్త భగవద్ రామానుజాచార్యులు

### - ఆచార్య కె.రాజగోపాలన్



**తిరుమల, మే 12 ( ఆంధ్రపత్రిక ):** శ్రీ వైష్ణవాన్ని, అష్టాక్షరి మంత్రంలోని అర్ధన్ని సామా న్యులకు మోక్ష మార్గాన్ని ఉపదేశించి, గొప్ప తాత్వికవేత్తగా, సామాజిక సంస్కర్తగా భగవద్ రామానుజాచార్యులు నిలిచిపోయారని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కె.రాజ గోపాలన్ చెప్పారు. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో జరుగు తున్న రామానుజా చార్యుల అవతార మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆచార్య కె.రాజగోపాలన్ "రామానుజాచార్యులు - తిరు మల కైంకర్యాలు " అనే అంశంపై ప్రసంగిస్తూ భగవద్ రామానుజార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అంశ అని తెలిపారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించే నిత్య కైంకర్యా లు, దివ్యదేశాలలో ఆయన స్థాపించిన వ్యవస్థ నేటికి కొనసాగుతుందన్నారు. సాక్షత్తు ఆదిశేషుడే త్రేతా యుగంలో లక్ష్మణుడిగా, కలియుగంలో రామానుజాచార్యులుగా జన్మించి శ్రీవారికి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్న ప్రథమ సేవకుడని తెలిపారు. తిరుమల ఆలయ నాలుగు మాడ వీధులు నిర్మించి, స్వామివారి బ్రహ్మోత్సవాలు జరిగే విధంగా ఏర్పాట్లు చేశారన్నారు. స్వామి వారికి శుక్రవారం అభిషేకం ప్రవేశపెట్టి, శంఖు చక్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు. తిరుమల లో జీయర్ వ్యవస్థను ఏర్పాటు చేసి, తానే మొదటి జీయర్‌గా ఉండి శ్రీవారి కైంర్యాలు చేశారని తెలిపారు. అదేవిధంగా తిరుపతి లో శ్రీ గోవిందరాజ స్వామివారిని ప్రతిష్టించి, అనేక కైంక ర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. తిరుమలలో ఆళ్వార్ల పాశురాలు ప్రతి సేవలో ఉండే విధంగా ఒక నియమాన్ని ఏర్పాటు చేశారు. రామానుజాచార్యుల మేనమామ శ్రీ తిరుమల నంబి తిరుమల శ్రీవారికి నిత్య కైంకర్యాలు చేశారని, శ్రీ అనంతాళ్వారు పుష్ప కైంకర్యాలు నిర్వహించారని వివరించారు. తిరుమల, తిరు పతిపై రామానుజుల ప్రభావం మెండుగా ఉందన్నారు.

తిరుమల శ్రీవారికి శ్రీరామానుజాచార్యులు నిర్దేశించిన సేవలను చక్కగా నిర్వహించాలని, ఈ సేవల్లో పాల్గొంటే ఎంతో పుణ్యఫలమని వివరించారు.

అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు రాజ్యలక్ష్మి బృందం గాత్ర సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పురుషోత్తం, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా సద్వినియోగం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**మండపేట/ కొత్తపేట మే 12 (ఆంధ్రపత్రిక):** 13వ తేదీ సోమవారం నిర్వహించనున్న సాధారణ ఎన్నికల పోలింగ్లో కోనసీమ ప్రాంత ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా సద్వినియోగం చేసు కునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఆదివారం ఆయన మండపేట శ్రీ వేగుళ్ళ సూర్యా రావు గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అసెంబ్లీ స్థాయిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సామాగ్రి స్వీకరణ,పోలింగ్ సిబ్బంది హాజరు , తరలింపు ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన పోలింగ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడు తూ పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేసుకొని సామాగ్రి అంతా స్వీకరించింది లేనిది ఒకటికి రెండుసార్లు పరిశీలించుకోవాలని. పి ఓ డైరీ సీళ్ళు, సాధారణ కవర్లు చట్టబద్ధమైన కవర్లు ఇండెలిబుల్ ఇంకు తదితర సామాగ్రిని సమగ్రంగా సిబ్బందితో పాటుగా తీసుకుని తమ కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సూక్ష్మ పరిశీల కులతో సెక్టార్ ఆఫీసర్ మార్గ దర్శకత్వంలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని స్థానికంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను సమగ్రంగా చేపడుతూ పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహిం చాలని సూచించారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పు వచ్చినందున సోమవారం పోలింగ్ రోజున కొద్దిపాటి వర్షం పడినా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రత తరలింపులో పాలిథిన్ కవర్లు వంటి భద్రత సామాగ్రి తో పాటు అందుకు అవసరమైన ఇతర సిబ్బందిని నియ మించి సురక్షితంగా ఎలక్ట్రా నిక్ ఓటింగ్ యంత్రాలను రిసెప్షన్ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు కూడా చేపట్టామన్నారు. కావున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓటర్లు తమ ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించుకుని పోలింగ్ శాతాన్ని పెంచుతూ భారతీ ఎన్నికల సంఘం ఆశయాలను నెరవేర్చుతూ ప్రజాస్వామ్యబద్ధంగా రాష్ట్రాని కి ,దేశానికి సుపరిపాలన అందించే సమర్థవంతమైన పాలకులను తమ ఓటు హక్కు ద్వారా ఎంపిక చేసు కుని ఐదు సంవత్సరాలు ఒకసారి వచ్చే ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేయాలన్నారు. అనంతరం కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి వర్షం పడుతున్నందున వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని దృష్ట్యా త్వరితగతిన పోలింగ్ సిబ్బందిని భద్రతా సిబ్బందిని కేటా యించిన పోలింగ్ కేంద్రా లకు వేగంగా తరలించాలని రిటర్నింగ్ అధికారులు ఆదేశించారు ఈ కార్యక్ర మంలో రిటర్నింగ్ అధికారులు డివిఎస్ ఎల్లారావు జీవివి సత్యనారాయణ, సహాయ రిటర్నిం గ్ అధికారులు ఎం సురేష్ కుమార్ జి ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతాపరమైన సూచనలు

## రేంజ్ డీఐజీ విశాల్ గున్ని



**అనకాపల్లి, మే 12 (ఆంధ్రపత్రిక):** 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాలో పోలీస్ శాఖ అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉన్నదని, ఈవీఎం రవాణా కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రేంజ్ డీఐజీ విశాల్ గున్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈరోజు అనకాపల్లి నియోజకవర్గాలలోని అనకాపల్లి పట్నం లోని జీవీఎంసీ మెయిన్ స్కూల్ ఉన్న పోలింగ్ కేంద్రాన్ని మరియు అనకాపల్లి మండలం లోని రేబాక పోలింగ్ కేంద్రాలను విశాఖపట్నం రేంజ్ డి ఐ జి విశాల్ గున్ని సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లను, పోలింగ్ బూత్ లో వెబ్ కాస్టింగ్ ఎలా జరుగుతుంది, లైటింగ్ ఎలా ఉన్నది, Q లైన్ లు ఎలా ఏర్పాటు చేస్తున్నారు అనే విషయాలు పరిశీలించి స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

EVM లు రవాణా చేసే సమయంలో గాని, పోలింగ్ సిబ్బంది మీద గాని, పోలింగ్ సమయంలో గానీ ఎవరైనా గొడవలు చేస్తే వారి మీద తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని డీఐజీ గారు హెచ్చరించారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉండటం వలన ఐదుగురుకు మించి ఎవరు గుంపులుగా తిరగరాదన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా ఇంకెవరూ ఉండకుండా చూడాలని, 200 మీటర్ల దూరంలోనే ఓటర్ల వాహనాలు నిలిపివేయాలని, ఓటు హక్కు వినియోగించుకునే వారు మాత్రమే ఉండాలన్నారు.

ఇతరులను, వాహనాలను అనుమతించబడవన్నారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థి వాహనాలను మాత్రమే అనుమతించబడతాయన్నారు. అవి కూడా ఆర్వో అనుమతి పొందిన మూడు వాహనాలు మాత్రమే అనుమతిస్తారని, వాహనాలలో ఐదుగురకు మించి ఉండరాదన్నారు. ఓటింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించేందుకు అభ్యర్థిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు. ఇప్పటికే రూట్ మొబైల్, QRT టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను ఏర్పాటు చేశామని వీరి సమన్వయంతో పనిచేస్తూ అన్ని ప్రాంతాలను కవర్ చేసేలాగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మద్యం, నగదు, ఇతర ఆకర్షకాలను పంపిణీ చేస్తుంటే C-VIGIL యాప్ ద్వారా గాని లేదా నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్ కు గాని తెలియచేయడం వలన వెంటనే చర్య తీసుకుంటామని డీఐజీ తెలిపారు. డీఐజీ వెంట జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ మరియు అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ అప్పలరాజు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర్రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు

## సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



**అనకాపల్లి, మే 12 (ఆంధ్రపత్రిక):** జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమిష్టిగా శ్రమించి పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అప్రమత్తతతో పని చేయాలని మరియు నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ పిలుపునిచ్చారు. అనకాపల్లి నియోజకవర్గంలో పోలింగ్ విధులకు వెళ్తున్న సెక్టార్ పోలీసు అధికారులు/ రూట్ ఆఫీసర్లు మరియు సిబ్బందితో ఈరోజు సమావేశం నిర్వహించారు. జిల్లాలో సోమవారం జరిగే పోలింగ్ రోజు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో దిశానిర్దేశం చేశారు. పోలింగ్ లొకేషన్ బందోబస్తు సిబ్బంది నుండీ మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సు, క్యూఆర్టీ, స్పెషల్ స్ట్రైకింగ్ బృందాల వరకు అందరూ సమన్వ యంతో శ్రమించాలన్నా రు. ఏదైనా సమస్య ఉత్పన్నమయ్యే అవకాశ ముంటే వెంటనే ఉన్నతాధికారుల మరియు ఎన్నికల అధికారుల దృష్టికి తీసికెళ్లి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారమ య్యేలా కృషి చేయాలన్నారు. ఓటర్లతో మర్యాదగా వ్యవహ రించాలన్నారు. క్యూలైన్ నిర్వహణ చేపట్టాల న్నారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే బందోబస్తు సిబ్బంది పోలింగు స్టేషన్ల లోకి ప్రవేశించరాదన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు గుంపులుగా గుమిగూడ కుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పోలింగ్ ముగిశాక ఓటింగు యంత్రాలు స్ట్రాంగు రూంలకు చేరే వరకు పటిష్ట భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి జాహ్నవి ఐఏఎస్., అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ స్మరణ్ రాజ్ ఐఏఎస్., అనకా పల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ ఎస్.అప్పలరాజు, ట్రైనీ ఐపీఎస్ అధికారులు, కేంద్ర పోలీస్ దళాలు, ఇతర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## నగర సి పి డాక్టర్ ఏ రవిశంకర్

**విశాఖపట్నం, మే 12 (ఆంధ్రపత్రిక):** నేడు జరగనున్న సార్వత్రిక



ఎన్నికలు నేపథ్యంలో ప్రజ లు స్వేచ్ఛగా తమ ఓటు హ క్కు వినియోగించుకోవాలని, అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్, అడి షన ల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ .ఏ.రవి శంకర్ అన్నారు. ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు కల్పించడంతో పా టుగా, ఎన్నికలను నిరం తరం మానిటరింగ్ చేసేలా అత్యాధునిక సాంకేతికతను నగర పోలీసు కంట్రోల్ రూం నందు వినియోగించడం జరిగినది. ఈ సందర్భముగా సిపి మాట్లాడుతూ నగర వ్యాప్తంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లతో నగర పోలీసు శాఖ ఎన్నికలకు పూర్తిగా సమా యత్తం అయిఉందని, ప్రజలు యెటు వంటి ప్రలోభాలకు గురి కాకుండా, స్వేచ్ఛగా తమ ఓటహక్కును వినియోగించుకోవాలని ,ఎక్కడైనా ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరుగుతున్న యెడల డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫి ర్యాదు చేయవచ్చు లేదా సిపికి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడి యోస్ తో కూడిన ఫిర్యాధులు 9493336633 నంబరుకు ఇవ్వవ చ్చు ,అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# శ్రీ శ్రీశ్రీ బండి ముత్యాలమ్మ ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు



**నరసాపురం/మొగల్తూరు మే 12 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి క్యూలో నిలబడి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, కార్య నిర్వహణ అధికారి దెందుకూరు రామకృష్ణంరాజు, ఫస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# తిరు వర్ష నక్షత్ర ఉత్సవాలలో ఘనంగా పల్లకిలో అగ్రహారం ఉత్సవం

**నరసాపురం/మొగల్తూరు మే 12 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి



జిల్లా నరసాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ ఆదికేశవ ఎంబెరు మానార్ స్వామి వారి దేవస్థానములో భగవత్ రామానుజాచార్యులు వర్ష తిరునక్షత్ర ఉత్సవాలలో ఆదివారం ఉదయం తిరు నక్షత్రం, బాల భోగం, పల్లకిలో అగ్రహారం ఉత్స వం, లీల విభూతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఆల య వంశపారంపర్య ధర్మకర్త పుప్పాల ఆదినారాయణ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడుల ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ తంగేళ్ల వెంకటేశ్వరరావు మరియు ఆలయ సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

# శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో నవమ వార్షిక బ్రహ్మోత్సవములు

**అమలాపురం , మే 12 (ఆంధ్రపత్రిక):** కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో మూడు రోజుల పాటు జరుగుచున్న నవమ వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా మొదటి రోజు కార్యక్రమాలు 12 వ తేదీ ఆది వారం నాడు ఉదయం సంకల్పము, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనముతో ఘనంగా ప్రారంభమయ్యాయి. కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్య రాజు)-శ్రీమతి బదరీ లక్ష్మి , కె.రవి కిరణ్ వర్మ-శ్రీమతి శేషపవిత్ర, కె.శశి కిరణ్ వర్మ-శ్రీమతి వెంకట లక్ష్మి దంపతులు దీక్షాధారణ చేసిన తదుపరి స్వామి వారిని పెండ్లి కుమారుని, దేవేరులను పెండ్లి కుమార్తెలను చేసి అర్చనలో పాల్గొన్నారు. తదుపరి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరిపారు. సాయంత్రం అంకురార్పణ, వాస్తు హోమం, ధ్వజారోహణ కార్యక్రమాలు ప్రత్యేక అర్చనలు జరిపారు. మూడు రోజుల పాటు జరుగు ఈ బ్రహ్మోత్సవములలో భాగంగా రెండవ రోజు సోమ వారం 5 గంటల నుండి నిత్య హోమములు, అర్చన, లక్ష్మి హోమం, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు జరుగుతాయి . తదుపరి 8 గంటలకు శ్రీ దేవి,భూదేవి అమ్మవార్లకు స్త్రీలచే సామూహిక కుంకుమ పూజ జరుగును. మంగళ వారం మధ్యాహ్నం 3 గంటలకు స్వామి వారి గ్రామోత్సవం జరుగును. సాయంత్రం 5 గంటలకు అర్చన, నీరాజనం, మంత్రపుష్పం మరియు తీర్ధ ప్రసాద వితరణ జరుగుతుందని కిమ్స్ ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) తెలిపారు.

# శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామికి రూ లక్ష విరాళం



**విశాఖపట్నం, మే 12 (ఆంధ్రపత్రిక):** శ్రీ వరహా లక్ష్మీనరసింహ స్వామి నిత్య అన్న ప్రసాదంనకు రూ లక్ష విరాళంగా అందించారు. శ్రీకాకుళం పెర్లవారి వీధికి చెందిన బుర్ర తారక రామారావు స్వామి వారి నిత్య అన్న ప్రసాదము జూన్ 10 న బుర్ర రామ్ బాయి తరపున అన్న ప్రసాదం జరిపించాలని ఒకలక్షఐదు రూపా యలు పి.ఆర్.ఓ ఆఫీసు నందు నగదు చెల్లించి రసీదు పొందారు వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి వారిని అభినందిస్తూ బాండ్ అందజేశారు తదుపరి వారికి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచన ము ఇచ్చి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ పర్యవేక్ష ణ అధికారి పిల్లా శ్రీను ప్రసాదాలను అందజేశారు.

# పోలింగ్కు అన్ని ఏర్పాట్లు పూర్తి

## ఆర్డీవో అచ్యుత అంబారీస్



**నరసాపురం, మొగల్తూరు మే 12(ఆంధ్రపత్రిక):** ఈనెల 13న జరగనున్న పోలింగ్ సరళికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ఆర్డీవో ఎం అచ్యుత అంబారీష్ అన్నారు. ఆదివారం నరసాపురం వై ఎన్ ఎం కాలేజీ గ్రౌండ్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల పరిశీలకులు ఎం దీప, నరసాపురం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి ఎం అచ్యుత అంబారీష్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియోజకవర్గంలో 169 పోలింగ్ స్టేషకు, సంబంధించిన ఎన్నికల సామాగ్రి సజావుగా సిబ్బంది తీసుకుని వెళ్ళుటకు 16 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

1180, మంది పోలింగ్ సిబ్బందిని వారికి కేటా యించిన పోలింగ్ స్టేషన్లకు తరలించుటకు 48, బస్సులు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 16 రూట్లకు16 సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. 1 సెక్టార్ అధికారిని రిజర్వుడులో ఉంచేమన్నారు. . 22 సమస్య ఆత్మిక గ్రామాలలో పోలింగ్ కేంద్రాలన గుర్తించిడం జరిగిందన్నారు. అయ్యా పోలింగ్ స్టేషను పరిధిలో పోలింగ్ ప్రశాం తంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

169 మందికి పోలింగ్ సిబ్బందిని రిజర్వుడలో ఉంచాము అన్నారు . పోలింగ్ సిబ్బందికి ఆదివారం సాయంత్రం నుండి సోమవారం సాయంత్రం వరకు పోలింగ్ స్టేషన్లలో ఆహా రం అందించే ఏర్పాట్లు పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందని నరసాపురం ఆర్డీవో ఎన్నికల అధికారి ఎం అచ్యుత అంబారిష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ కమిషనర్ డా: కె .వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి శ్రీ వెంకటేశ్వరుని దర్శనానికి వెళ్ళి గోదావరిలో మునిగి ముగ్గురు మృతి

**వాడపల్లి, మే 12 (ఆంధ్రపత్రిక):** ఆలమూరు మండలం బడుగు వాని లంకకు చెందిన పల్లూరి సత్య అనంతలక్ష్మి (40), కప్పిరెడ్డి ఏసమ్మ (60), కర్రి సునీత (16) లు శనివారం తెల్లవారుజామున మడికి వనుండి వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి దర్శ నం నిమిత్తం బడుగు వాణి లంక నుండి బయలుదేరి గోదావరి దాటుచుండగా ప్రమాదవశాత్తు వాడపల్లి లంక సమీపంలో గల ఉబి లోకి మునిగిపోయారు.

హుటాహుటిన పరిసర వాసులు గోదావరి లో గాలించగా ఎట్టికేలకు మృతదేహాలు లభ్యమయ్యాయని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ శ్రీనివాసు తెలిపారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి విజన్ విశాఖ పేరుతో అభివృద్ధి

## ఎంపీ అభ్యర్థి ఝాన్సీ లక్ష్మి..

**విశాఖపట్నం, మే 12 (ఆంధ్రపత్రిక):** విజన్ విశాఖ పేరుతో జిల్లాను అన్న విధాల అభివృద్ధి పరుస్తామని, విశాఖ వైసిపి పార్లమెంట్ అభ్యర్థి ఝాన్సీ లక్ష్మీ అన్నా రు. ఆమె ఆంధ్రపత్రిక ప్రతినిధులతో మాట్లాడిన వివ రాలు ఇలా ఉన్నాయి. 2019 ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నూరు శాతం అమలు చేసిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మొదటి స్థానంలో నిలిచారు. ఆయన పాదయాత్ర చేసిన ప్పుడు నేను విన్నాను, నేను ఉన్నాను అనే నినాదంతో 2019లో జరిగిన ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచారు. పేదల బాధలు తెలిసినవాడుగా, నిరుపేదల గాథలు ఎరిగిన వాడుగా, అభాగ్యులను ఆదుకున్నవాడుగా నిర్భాగ్యులను భాగ్యులుగ చేసిన వాడుగా అండగా నిలిచారు.



నిరాశ్ర యులకు కొడుకులా, అవ్వ తాతలకు మనుమడిలా, అక్కా చెల్లెమ్మ లకు అన్నలా, అన్నా తమ్ముళ్లకు సోదరుడిలా ఆదుకున్నారు. ప్రజాసేవే ఊపిరిగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. ప్రజా ప్రతినిధిగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ప్రయాణింప చేసిన జగన్ తిరిగి సీఎం కావాలి! సంక్షేమ పథకాల ద్వారా కరోనా మహమ్మారి ని సమర్థవంతంగా ఎదుర్కొన్నరు.

తాసిల్దార్ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా సచివాలయాలు ఏర్పాటు చేసి పాసుపుస్తకాలకై పాట్లు పడకు ండా పుస్తకాలు ఇచ్చ రు. అర్హులైన వారికి పెన్షన్ సులభంగా మంజూరు చేసి, రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకున్నా రు. విద్యా దీవెన, వసతి దీవెన, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారు. అడ్వాన్స్డ్గా విద్య, వైద్యం విషయంలో సీఎం జగన్ తెచ్చిన సంస్కరణలు ప్రపంచానికే ఆదర్శం. అన్ని రంగాల్లో, విదేశీ విద్య విషయంలో జగన్ తీసుకొచ్చిన పథకాలు చాలా మంది బతుకుల్లో వెలుగులు నింపాయి. తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్లమెంటుకు పంపిస్తే విజన్ విశాఖ పేరుతో విశాఖను అన్ని విధాల తీర్చిదిద్దుతాను.

# పోలింగ్ బూత్ వద్ద మెడికల్ క్యాంపులు



**విశాఖపట్నం, మే 12 (ఆంధ్రపత్రిక):** నేడు జరగనున్న ఎన్నికల సందర్భంగా అన్ని ఓటింగ్ బూతుల వద్ద మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు తెలిపారు. ఎవరైనా వడదెబ్బ ఏ విధమైన ఆరోగ్య కారణాలు సంభవించినప్పుడు దగ్గరలో గల మెడికల్ క్యాంపు నీ సంప్రదించ గలరని డాక్టర్ జగదీశ్వరరావు తెలియజేశారు. ఎన్నికల నిమిత్తము అన్ని బూతుల యందు ప్రత్యేకమైన హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని కనుక దీని నిమిత్తము వైద్య ఆరోగ్య సిబ్బందిని ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. దీని నిమిత్తము ప్రోగ్రాం అధికారులు అందరికీ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. అదే సమయంలో జూమ్ మీటింగ్ ద్వారా వైద్యాధికారులందరికీ ఫీల్డ్ స్టాఫ్ అందరికీ ప్రత్యేకమైన ఎన్నికల సంబంధించి ఆరోగ్య విషయాలు మీద అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వడదెబ్బ సంభవించకుండా మంచినీరు, ఇతర పానీయాలు తీసుకోవాలని ఒకవేళ వడదెబ్బ సంభవించినచో దగ్గరలో గల హెల్త్ క్యాంప్ నందు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను తీసుకోవాలని తెలియజేశారు . జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కేంద్రము విశాఖపట్నం నందు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. కనుక ఓటర్లు అందరూ కూడా ఆరోగ్య నిమిత్తము ఏ విధమైనటువంటి ఆందోళన చెందకుండా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు అందరూ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కరపత్రాల ఆరోపణలు నిరూపించే దమ్ము ఉందా దొంగ దొర

## ం ప్రతాప్ అప్పారావుపై విరుచుకుపడ్డ కూటమి నేతలు



**నూజివీడు మే 12 (ఆంధ్రపత్రిక) :** కొలుసు.పార్థ సారథిపై కరపత్రాల చేసిన ఆరోపణలను నూజివీడు వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి ప్రతాప్ అప్పారావుకి దమ్ముంటే, మగ పుట్టుక పుడితే చిన్న గాంధీ బొమ్మ సెంటర్ లో బహిరంగ చర్చలో ఆధారాలతో నిరూపించాలని, జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతి నిధి, నూజివీడు నియోజకవర్గం నేత మరీదు.శివరామకృష్ణ,,దళిత జేఏసీ అధ్యక్షులు నత్త.నాగేశ్వరరావు,ముత్యాల. కామేష్ ,పల్లె.నాగరాజు,ఉయ్యూరు మునిసిపాలిటీ వైస్ చైర్మన్ ,టీడీపీ నాయకులు సవాల్ విసిరారు. స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో కూటమి నేతలు ఆదివారం సమావేశం అయ్యి బలమైన బీసీ నేత మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కొలుసు పార్థసారథిపై దొంగచాటుగా కరపత్రాలు పంచి ఆయనపై కాలకూట విషం చిమ్మడం పట్ల కూటమి నేతలు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు పై దుర్మార్గ వైఖరిపై విరుచుకుపడ్డారు.ఇన్ని రోజులు పిరికిపందలా నోరు మూసుకొని ఇప్పుడు దొంగలా కరపత్రాలను రోడ్ల మీద, నాలుగు కూడలి వద్ద విసిరి వేసావు దొర ఓటమిని ఒప్పుకున్నావా దొరా , పరదాల చాటున గుర్రం బండి మీద స్కూలుకు వెళ్ళి, దివాణంలో నాలుగు గోడల మధ్యన కూర్చునే అప్పారావు అబద్దాల మీద సౌదాలు కట్టాలని భావిస్తున్నారా దొర.సారథి మంత్రిగా ఉన్నప్పుడు పెనమలూరు మండలంలో పంచాయితీలన్నీ ఎస్సి, ఎస్టీలకు రిజర్వు చేయబడటం, కమ్మవారికి వ్యతిరేకంగా చేసారని అంటున్నారు. రిజర్వేషన్లు చేసే విదానం గురించి అవగాహన లేని మీరు ఎమ్మెల్యేగా పనికి వస్తారా ఎస్సి, ఎస్టీ, బిసిలకు రిజర్వు చేయబడితే మీకు ఎందుకు అంత కడుపు మంట, నూజివీడులో మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఎస్సిలకు రిజర్వు చేయబడితే, కడుపు మంటతో ఎస్సిల మీద నీకున్న వ్యతిరేక భావంతో పదవి ఎవ్వరికి కట్ట బెట్టని నువ్వు దళిత వ్యతిరేకివి కావా దొరా, పెనమలూరు ఎమ్మెల్యేగా కమ్మ వారిని వాడుకుని వదిలేసాడు అంటున్నారు దొరగారు మీ పార్టీ చేసిన సర్వే రిపోర్ట్ ప్రకారం కమ్మవారు అత్యధికంగా సారధికి అనుకూలంగా ఉన్నారని తేల్చి చెప్పారు.రిపోర్ట్ పంపమంటారా దొరా,పెనమలూరులోని కమ్మ సోదరులందరు నూజివీడులోని బంధువులు, మిత్రుల వద్దకు వచ్చి సారధి గారిని గెలిపించమని కోరటం నీకు తెలియదా దొరగారు. ఇళ్ళ స్థలాల కొనుగోలు విషయంలో నూజివీడులో ఏమి జరిగిందో పెనమలూరులో ఏమి జంగిందో బహిరంగ చర్చకు సిద్దమా దొరగారు.

దళితులకు ఇళ్ళ నిర్మాణానికి అణువు కాని కొండ ప్రాంతాలలో ఇళ్ళ స్థలాలు ఇచ్చి, వారిని మోసం చేసింది మీరు కదా దొర, జగన్న టౌన్ షిప్ పేరు మీద చలసాని 40 ఎకరములు భూమి, ఎకరములు 40 లక్షలకు మీ ప్రధాన అనుచరుడు చలం రాము ద్వారా కొనుగోలు చేసి ప్రభుత్వం దగ్గర ఎకరామునకు 76 లక్షలు తీసుకున్న మాట వాస్తవం కాదా దొర.గొడుగు వారి గూడెం లో చిన్నం నారాయణరావు అనే ఆర్య వైశ్య ప్రముఖుడు భూమిని నువ్వు నీ, పార్టి నాయకుడు జోగి రమేష్ కలిసి అక్రమించు కోవాలి అని చూసింది నిజం కాదా దొర.మునిసిపల్ వాటర్ ని హోటల్ వారికి అమ్ముకున్నది నిజం కాదా దొర.

---

### చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు

# ఈది ఎల్లారావు మృతి



**విజయవాడ పశ్చిమ, మే 12, (ఆంధ్రపత్రిక) :** స్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు ఈది ఎల్లారావు ఆదివారం ఉదయం మృతి చెందారు. దైవభక్తి తత్పరుడైన ఈది ఎల్లారావు ఆకస్మిక మృతితో దేవస్థానం పాలక మండలి సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. భవాని దీక్షల వ్యవస్థాపకుల్లో ఒకరైన ఈది ఎల్లారావు గురుభవానిగా విజయవాడ నగర ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల వారందరికీ ఎంతో సుపరిచితులు. కాగా ఈది ఎల్లారావు మృతి వార్త తెలిసిన వెంటనే దేవస్థానం కమిటీ సభ్యులు, పలువురు గురు భవానీలు, భవాని భక్తులు ఆయన స్వగృహానికి వెళ్లి ఎల్లారావు భౌతిక క్షాయానికి నివాళులర్పించారు. అలాగే ఎల్లారావు కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## వైసిపి నుండి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు



**నూజివీడు మే 12 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు మండలం అన్నవరం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మట్టా రామకృష్ణ, కటారపు రాజు, చోడిపా ము దుర్గారావు, దారా విజయ్, నంది పాము రాజు, చోడి పాము దినేష్, డోలా అనిల్, ఆడిమిల్లి వంశీ, నల్లమో తు శ్రీనివాసరావు, ప్రత్తిపాటి సుబ్రమ ణ్యం, నల్ల మోతు రాము, మేకల కృష్ణవంశీ, దార అజయ్, కటారపు లక్ష్మణరావు, డోల నాగార్జున, మట్టా యేసు, ప్రత్తిపాటి రాజేష్, కటారపు ప్రవీణ్ కుమార్, నందిపాము అన్వేష్, ఆముదాల రవి, చీలి మోషే, పల్లెపా ము కిరణ్, మంతెన నాగార్జున, నంది పాము లక్ష్మణ్, మరియు 50 కుటుంబాల వారు ఈరోజు నూజివీ డు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి గౌరవనీయులు కొలుసు పార్థ సారధి గారి సమక్షంలో తెలుగుదేశం కండువాలు కప్పుకుని పార్టీలో చేరడం జరిగింది. ఈసందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో సారధి గారు విజయానికి నిరంతరం కృషి చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు....ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కళ్ళే లలిత ట్రస్ట్ ఆధ్వర్యంలో

# పేదలకు అన్నదానం



**విజయవాడ పశ్చిమ, మే 12, (ఆంధ్రపత్రిక) :** పేదలకు అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో అన్నసమారాధన కార్యక్రమం ఆదివారం కళ్ళే లలిత ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 30 నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నా మని అన్నారు. ఇప్పటికే వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి వాటర్ కూలింగ్ఫ్రిజ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రానున్న రోజులలో కూడా కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగిస్తామని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ మదర్స్ డే సందర్భంగా స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్ధం అన్న సమారాధన చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

---

### ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని

# సందర్శించిన పరిశీలికుడు



**నూజివీడు మే, 12 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆదివారం ఎన్నికల సాదారణ పరిశీలకులు ఎస్.ఎ. రామన్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించే వాహనాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈవిఎంలను, వివిప్యాట్ లను, బ్యాలెట్ పత్రాలను పోలింగ్ ఇతర సామాగ్రిని, పివోలు, ఎపివోలు చెక్ చేసుకొనే విధానాన్ని పరిశీలించారు. అదే విధంగా పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన సదుపాయాలను, త్రాగునీటిని పరిశీలించారు. పరిశీలకుల వెంట నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ వై. భవానీశంకరి ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల వల్ల కట్టుదిట్ట భద్రతా ఏర్పాట్లు



**బాపట్ల మే 12 (ఆంధ్రపత్రిక) :** ఎన్నికల నేపథ్యంలో బాపట్ల పట్టణంలోని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను బాపట్ల అర్బన్ ఎస్సై అబ్దుల్ రజాక్.షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్లలో పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు.బాపట్ల టౌన్ హాల్ పోలింగ్ కేంద్రం వద్ద భద్రత ఏర్పాట్లు ఆయన పరిశీలించారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు అధికారులను సహకరించాలని కోరారు.

# ఓటు వేయండి వైద్య పరీక్షలు ఉచితంగా పొందండి

### - తాడివలస



**చీరాల మే 12 (ఆంధ్రపత్రిక) :** ఓటు హక్కు భారత రాజ్యాంగం మనకి అందించిన ఒక ఆయుధమని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, మంచి వ్యక్తిని ఎన్నుకుంటే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చీరాల కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ డాక్టర్. తాడివలస దేవరాజు అన్నారు. చీరాల, పర్చూరు, బాపట్ల నియోజకవర్గాలలో ఓటు శాతం పెంచడానికి సామాజిక బాధ్యతగా ఓటర్లకు ఓ ఆఫర్ ప్రకటించారు. ఓటు వేసిన వారికి షుగర్ పరీక్ష, ఈసీజీ పరీక్ష ఉచితంగా చేయబడునని, వేలుకు వేసిన సిరామార్క్ చూపించాలని, శ్రీ కామాక్షి హాస్పిటల్ మేనేజర్ డైరెక్టర్ డాక్టర్. తాడివలస దేవరాజు తెలిపారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం...



**పెడన 12 మే (ఆంధ్రపత్రిక) ;** పెడన నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సర్వం సిద్ధం చేసిన ఎన్నికల అధికారులు. సుమారు 2500మంది ఉద్యోగస్తులు ఈ ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు అధికారులు తెలియజేశారు. అదేవిధంగా పెడన నియోజకవర్గం లో 216 ఎన్నికల పోలింగ్ స్టేషన్లో 150 లొకేషన్స్ కు ఈవీఎంలు తరలించారు.17 పోలింగ్ లొకేషన్స్ 37 పోలింగ్ స్టేషన్లో మరియు సమస్యయాత్మకమైన పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ ఇలా అన్ని మండలాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు నిర్వహించి ఎటువంటి సమస్యలకు తావు లేకుండా పటిష్టమైన బందొబస్తు ఏర్పాటు చేసినట్టు పోలీస్ యంత్రాంగం తెలియజేశారు. పెడన నియోజకవర్గ ఓటర్ల జాబితా.. పోలింగ్ బూత్..216 మొత్తం ఓటర్ల సంఖ్య..1,67,564పురుషులు..83008మహిళలు..84556 ఈ సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.

---

### ప్రత్యామ్నాయ రాజకీయ సంస్కృతితోనే

# ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

### - ప్రొఫెసర్ వార్డ్ బైరన్ స్కాట్




**గుంటూరు, మే 12 (ఆంధ్రపత్రిక) :** భారతదేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారానే భారతీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని ప్రపంచ ప్రఖ్యాతగాంచిన ప్రముఖ రాజనీతి మానవీయ శాస్త్ర ప్రొఫెసర్ వార్డ్ బైరన్ స్కాట్ పేర్కొన్నారు. నెదర్లాండ్ కు చెందిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన యూనివర్సిటీ ఆఫ్ ఆమస్టేర్ లో ప్రొఫెసర్ గా పని చేస్తూ ఇండియా మరియు ఇండోనేషియాలో ఎన్నికల తీరును పరిశీలిస్తూ ఈ నెల 11వ తేదీన రాత్రి గుంటూరు లోని జన చైతన్య వేదిక కార్యాలయాన్ని ప్రొఫెసర్ వార్డ్ బైరన్ స్కాట్ సందర్శించి పలు పౌర సంస్థల ప్రతినిధులతో చర్చించారు. వీరితోపాటు కింగ్స్ కాలేజీ లండన్ కు చెందిన ప్రొఫెసర్ విగ్నేష్ కార్తీక్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన పూర్వ ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ్య సూరి భారతీయ ఎన్నికల తీరుతన్నులు పై చర్చించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వార్డ్ బైరన్ స్కాట్ ప్రసంగిస్తూ ప్రపంచంలో ఎన్నికలలో డబ్బు పాత్ర బలంగా ఉన్న దేశాలు అభివృద్ధి చెందలేకపోయినాయన్నారు. ఇదే పరిస్థితి భారతదేశంలో ఉత్పన్నమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ,మద్యం ,కుల మతాల ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలను చైతన్యవంతులను చేసే బాధ్యత బలమైన పౌర సంస్థలు ,మేధావులు తీసుకోవాలన్నారు. తక్షణం రాజకీయ, ఎన్నికల సంస్కరణలకు రాజకీయ పార్టీలు పూనుకోవాలని అన్నారు. ప్రొఫెసర్ విగ్నేష్ కార్తీక్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు ఎన్నికల నిధులు ప్రజల నుండి సేకరించాలని ప్రభుత్వాలు కూడా కొంతమేరకు నిధులు ఇవ్వడం ద్వారానే రాజకీయ కార్పోటీకరణను నివారించవచ్చునన్నారు.ఎన్నికలలో డబ్బు ప్రభావం తగ్గటానికి ఓటర్లలో నైతిక బలం పెరగాలన్నారు. ప్రముఖ రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ్య సూరి ప్రసంగిస్తూ భారతదేశంలో రాజకీయ పార్టీల మధ్య ఉన్న సైదాంతిక వైవిధ్యాలు కనుమరుగయ్యాయని అన్నారు.ప్రాంతీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా మారుతూ వ్యక్తి కేంద్రంగా రాజకీయాలు నడపడం ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచంలో అత్యధిక ఎన్నికల వ్యయం జరుగుతున్న దేశాలలో భారతదేశం ముందుందని అన్నారు. కార్పొరేట్ రాజకీయాలు పెరుగుతున్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల బరిలో కేవలం వెయ్యి కుటుంబాలు మాత్రమే పోటీ పడుతున్నాయని అన్నారు. సేవా తత్పరులు, మేధావులు, ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న చైతన్యవంతులైన వ్యక్తులు ఎన్నికల్లో పోటీ పడలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చర్చ గోష్ఠి లో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, మానవత సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, రేట్ పేయిర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ .నా రాయణరెడ్డి ,ఆమ్ ఆద్మీ నేత శివప్రసాద్, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ నేత కోట రమేష్ ,తెలుగు భాషోద్యమ సంస్థ కన్వీనర్ డాక్టర్ వి రంగారావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ చిల్లర శంకర్ తదితరులు ప్రసంగించారు.

### దేవాలయం,దర్గా, చర్చిలను

# దర్శించుకున్న సుజనా చౌదరి



**విజయవాడ, మే 12, (ఆంధ్రపత్రిక) :** గత 45 రోజులుగా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి ఆదివారం విజయవాడలో కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. దేవాలయ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం వించిపేటలోని సీఎస్ఐ సెయింట్ జోన్స్ చర్చ్ ను సుజనా సందర్శించారు. పాస్టర్ తగరం శ్యాంబాబు సుజనాకు స్వాగతం పలికి ప్రత్యేక ప్రార్ధనలు చేసి విజయం సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం పంజా సెంటర్లోని లోటే చోటే మస్తాన్ వలీ దర్గాను సందర్శించారు. బాబూ మౌలానా దువా చేసి ఆశీర్వదించారు. ఒకే రోజులోనే దుర్గగుడి, మసీదు, చర్చిలను సందర్శించి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. సుజనా వెంట టిడిపి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ బుద్ధా వెంకన్న ,టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ,టిడిపి నాయకులు పేటేటి రాజా మోహన్,బిజెపి నాయకులు పైలా సోమి నాయుడు, రౌతు రమ్యప్రియ, లింగాల అనిల్ కుమార్,బిజెపి మైనారిటీ నాయకురాలు షేక్ మోబినా తదితరులు పాల్గొన్నారు.

### హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# మజ్జిగ పంపిణీ




**విజయవాడ పశ్చిమ, మే 12, (ఆంధ్రపత్రిక) :** గత ఐదు వారాలనుంచీ ప్రతి ఆదివారం దాహార్తులకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరివిల్లు ఫౌండేషన్ ఆరవ ఆదివారం అయిన ఈరోజు బీసెంటురోడ్డులోని ఆర్. కె. బ్యాగ్స్ షోరూం ఎదురుగా ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకూ వేసవి తాపంతో ఇబ్బంది పడుతున్న పాదచారులకు, వాహనచోదకులకు చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు, బెంగుళూరు నివాసి అయిన ఎం.రోహిణి కుమార్ మాట్లాడుతూ గత నెలరోజులుగా మా ఫౌండేషన్ సభ్యులు నగరంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం చూసి ఇటువంటి మంచి సేవా కార్యక్రమంలో స్వయంగా తాను కూడా పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో ఈరోజు ఇక్కడకు వచ్చానని చెప్పారు. ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎస్.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ బయటి ప్రాంతాల నుంచి ప్రజలు విజయవాడకు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారని, అటువంటివారికి మా ఫౌండేషన్ ద్వారా ఇలా సేవ చేయడం తమకు ఆనందం కలిగిస్తుందని చెప్పారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డా.శరత్ కుమార్, ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.శశికాంత్, కోశాధికారి ఎం.రవి కుమార్,సీనియర్ సభ్యులు ఎం.బాలసూర్యనారాయణ, ఎం.శ్రీదేవి, శివకల్యాణి,శ్యామల,మాధురి, కోడేదాసు శ్రీనివాసరావు, ఎం. రామకృష్ణ, నజీర్ మొహమ్మద్, ఇమ్మడి భార్గవ్,పత్తికాయల లక్ష్మణరావు తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

బస్సుల్లో భారీ భద్రత మధ్య వీరిని చేరవేశారు. వానలు పడతాయన్న సమాచారంతో ఈసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక ప్రధానంగా ఏపీలో అధికారం ఎవరిదనేది ప్రజలు నిర్ణయించబోతున్నారు. అటు టిడిపి కూటమి, ఇటు వైసిపి హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. మరోమారు అధికరాంలోకి రావడానికి జగన్ సర్వశక్తులు ఒడ్డారు. తానే స్టార్ కాంపెయినర్‌గా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ఏపీలో అదృష్టం ఎవరిని వరించనుందోచూడాలి. పోలింగ్ తీరును బట్టి అంచనావేయవచ్చు. ప్రచారంలో ఎవరు ఎవరికి తగ్గని విధంగా ప్రచారం చేసుకున్నారు. అలాగే ఈ ఎన్నికల్లో పులువురు ప్రముఖులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబుతున్నారు. ఇకపోతే పలు నియోజకవర్గాల్లో జగన్ అభ్యర్థులను మార్చారు. ఈ క్రమంలో కుప్పం నుంచి చంద్రబాబు, మంగళగిరి నుంచి లోకేశ్, పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్, పులివెందుల నుంచి జగన్ పోటీలో ఉన్నారు. ప్రధాన ప్రతిపక్షాలు తెలుగుదేశం, జనసేన ఒక్కటయ్యాయి. చివరకు భారతీయ జనతా పార్టీ కూడా ఈ రెండు పార్టీలతో జట్టు కట్టింది. దీంతో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఎన్నికల బరిలోకి దిగింది. నరేంద్ర మోదీ, చంద్రబాబు మళ్లీ చేతులు కలపాల్సిన పరిస్థితి వచ్చింది. 13న ఎన్నికలు జరునుండగా, జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా ఓటర్లు వివిధ ప్రాంతాల నుంచి ఏపీకి చేరుకున్నారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు చర్యలు తీసుకున్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికలతో పాటు పార్లమెంట్‌కు మే 13న పోలింగ్ జరుగుతున్న క్రమంలో రాష్ట్రం అంతటా 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. 13 తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని సిఇవో మీనా తెలిపారు. 13న 6 పోలింగ్ కేంద్రాల్లో 3 చోట్ల 4 గంటలకు, మూడు చోట్ల 5 గంటలకే పోలింగ్ ముగుస్తుందని తెలిపారు. పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహిస్తామని వివరించారు. 13 తేదీన సరిగ్గా 7 గంటలకు పోలింగ్ మొదలు అవుతుందని ప్రకటించారు. పోలింగ్ ఏజెంట్‌కు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో స్థానికుడైన అభ్యర్థి నుంచి ధ్రువపత్రాల తీసుకుంటే ప్రిసైడింగ్ అధికారి ఏజెంట్‌గా అనుమతి ఇవ్వొచ్చని వివరించారు. అలాగే పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలు ఎలాంటి చిహ్నాలు లేకుండా స్లిప్‌లు పంచుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ రోజు ప్రజల రవాణాను నిరోధించాలని ఎన్నికల సంఘం ఉద్దేశ్యం కాదన్నారు.
ఓటర్లను రాజకీయ పార్టీలు తరలించడం చట్ట వ్యతిరేకమని అన్నారు. అభ్యర్థికి సంబంధించి వాహనాల పరిమితి ఉందన్నారు. మూడు వాహనాల వరకే సదరు అభ్యర్థి వినియోగించు కోవచ్చని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లోకి ప్రిసైడింగ్ అధికారి మినహా ఎవరూ ఫోన్లు తీసుకెవెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ఓటర్లు కూడా ఫోన్లు తెచ్చేందుకు అనుమతి లేదన్నారు.అలాగే ఆయుధాలతో ఎవరూ పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించామని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ గన్ మెన్లతో పోలింగ్ కేంద్రాల్లోకి రావొద్దని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రత కోసం 1,06,145 మంది పోలీసు బలగాలను వినియోగిస్తున్నామని సీఈఓ మీనా తెలిపారు.

# తెలంగాణకు భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల పరిధిలో గాలి వాన, పిడుగులు పడి సంభవించిన నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో పెద్ద శంకరంపేట మండలంలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందిన ఘటనపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన ఇద్దరి కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలంలోని గిమ్మగ్రామంలో పిడుగుపాటుకు ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయని, వారికి తగిన వైద్య సాయం అందేలా చూడాలని అక్కడి అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోతే, రైతులు ఆందోళన చెందవద్దని అండగా ఉంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లోని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో గాలివాన భీబత్సం సృష్టించింది. ఆదివారం ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో ధాన్యం తడిసిపోయింది.రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. పార్లమెంట్ నాలుగో విడుత ఎన్నికలు తెలంగాణ వ్యాప్తంగా జరుగనున్నాయి. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి సైతం ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు చేసింది.

# అవస్థలు పడుతున్న ప్రయాణికులు

(మొదటిపేజీ తరువాయి)

ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాలకు బస్సుల కొరత తీవ్రంగా ఉంది. అటు ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలకు సరిపడా లేక ప్రయాణికులు ఇబ్బందులు గురవుతు న్నారు. అలాగే రెగ్యులర్ సర్వీసులు కూడా ఏ మాత్రం సరిపోవడం లేదు. ఏ ప్రాంతానికీ ప్రత్యేక బస్సులు తిరగడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సుల కోసం పాసింజర్స్ గంటల తరబడి వేచి చూస్తున్నారు. రిజర్వేషన్ కేంద్రాల వద్ద భారీ క్యూతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కనీసం రిజర్వేషన్ కేంద్రాల సంఖ్యను, సిబ్బందిని కూడా ఆర్టీసీ పెంచలేదు. దీంతో ఆర్టీసీ తీరు పట్ల ప్రయాణికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

# అధికారులు తక్షణమే స్పందించాలి

**అమరావతి, మే 12 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి జగన్ సభలకు ఆగమేఘాలపై బస్సులు సమకూర్చే ఆర్టీసీ అధికారులు.. సాధారణ ప్రయాణికుల సమస్యలను పట్టించుకోవడం లేదని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఓటు వేసేందుకు స్వస్థలాలకు వస్తున్న ఏపీ వాసుల కోసం అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర నగరాలకు వెళ్లిన ఏపీ వాసులు ఓటు వేయాలనే బాధ్యతతో స్వస్థలాలకు వస్తున్నారు. వారికి అవసరమైన బస్సులు ఏర్పాటు చేయడం ఆర్టీసీ అధికారుల కనీస బాధ్యత. ఈ విషయాన్ని ముందుగా అంచనా వేయకుండా ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం దురదృష్టకరం. ఓటు హక్కు వినియోగించు కునేందుకు విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, రాజమహేంద్రవరం నగరాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు వస్తున్న వారి ఇబ్బందులు జనసేన పార్టీ దృష్టికి వచ్చాయి. ఎన్నికల సంఘం అధికారులు తక్షణమే స్పందించి ప్రయాణికులకు తగిన ఏర్పాట్లు చేయాలి. దానికి సంబంధించిన ఆదేశాలివ్వాలి' అని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

# 'ఓటు'కు విలువెంతా?

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలు. నువ్వా నేనా అన్నట్లుగా పార్టీల మధ్య పోటీ సాగింది. రాజకీయాల్లో ధనప్రభావం ఉన్నంత కాలం ప్రజలకు మేలు జరుగదు. రాజకీయ పార్టీలకు అధికారమే తప్ప ప్రజలు, ప్రజా సేవ అభివృద్ధి కనబడడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఈ దశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో 75 ఏళ్లయినా మన భారత్ రాత మారదు. రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. అప్పుడే ప్రజలకు స్వాతంత్ర్య ఫలం దక్కుతుంది. అప్పుడే భారత్ ఉజ్వలంగా వెలుగుతుంది.
ధనరాజకీయాలు ఎంతవరకు సమంజసమో అన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమన్యాయం అందుతుందా అన్నది చూడాలి. ఈ 75 ఏళ్ల వైఫల్యాలపై పాలకులు ఆత్మపరిశీలన చేసుకునే సమయమిదే. రాజకీయాలను పక్కన పెట్టి సానుకూలంగా ఆలోచన చేసి ముందుకు సాగాల్సిన సమయమిది. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్ల డబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు.
ధనరాజకీయాలను మార్చాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో నిజాయితీపరులు రావాలి. దేశమంటే అంకితభావం ఉన్న వారి చేతుల్లో పాలన ఉండాలి. అప్పుడే మనం మారుతాం. డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసే సంస్కృతికి చరమగీతం పాడకపోతే పెనుముప్పు రాగలదని ప్రజలు కూడా గుర్తించాలి.

# కేజ్రీవాల్‌కీ గ్యారంటీ

**న్యూఢిల్లీ, మే 12:** బెయిల్‌పై బయటకొచ్చి ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింజ్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. బీజేపీ 'మోదీకీ గ్యారంటీ' తరహాలోనే 'కేజ్రీవాల్‌కీ గ్యారంటీ' పేరిట 10 హామీలను ఆయన ఆదివారం ప్రకటించారు. ఇందులో చైనా ఆక్రమణలో ఉన్న భారత భూమి విముక్తితో సహా పలు ఉచిత పథకాలను ప్రకటించారు. వీటిలో 24 గంటల ఉచిత కరెంట్, ఉచిత వైద్యం వంటివి ఉన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం వంటి పార్టీలు ఇండియా కూటమి పేరిట ఉమ్మడిగా పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ఇండియా కూటమి ప్రచారం చేస్తోంది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ఇది నా అరెస్ట్ కారణంగా ఆలస్యమైంది. దేశంలో ఇంకా పలు దశల్లో ఓట్లు జరుగుతున్నాయి. బీజేపీ ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయింది. ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని హామీ ఇచ్చింది. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అన్నారు. ఇక బుల్లెట్ ట్రైన్లు, స్మార్ట్ సిటీల జాడే లేదు. వీటిల్లో ఏ ఒక్కటీ నేరవేర్చలేదు. నా గ్యారంటీలకు మాత్రం మార్కెట్‌లో మంచి బ్రాండ్ ఉంది. నేను హామీ ఇస్తే అది కచ్చితంగా అమలవుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉంది. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే మా హామీలను అమలు చేస్తామని'కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అయితే, ఈ ప్రతిపాదనలను కూటమితో చర్చించలేదని ఆయన వెల్లడించారు. వీటిని అమలు చేసేలా ఆప్ తరఫున ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.

**కేజ్రీవాల్ 10 గ్యారెంటీలు ఇవే..**

24 గంటల ఉచిత కరెంట్, అందరికీ ఉచిత విద్య, ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం (మొహల్లా క్లినిక్), చైనా ఆక్రమిత భారత భూమి విముక్తి, అగ్నివీర్ పథకాన్ని నిలిపివేస్తాం, రైతులకు ఎమ్మెస్పీ అందజేత, ఢిల్లీకి పూర్తి రాష్ట్ర హోదా, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, అవినీతిని అంతం, జీఎస్టీ వ్యవస్థ సరళీకృతం.. ఇవే కేజ్రీవాల్ ప్రకటించిన 10 గ్యారెంటీలు. కాగా ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనతోపాటు పలువురునేతను ఈడీ అరెస్ట్ చేసి విచారిస్తోంది. ఎన్నికల నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే కేజ్రీవాల్ కేవలం ఎన్నికల ప్రచారంలో మాత్రమే పాల్గొనాలని, ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించడానికి వీల్లేదని అత్యున్నత ధర్మాసనం షరతులు పెట్టింది.

# సార్వత్రిక ఎన్నికల వేళ ఈసీ చర్యలు

## ఐదుగురు సిఐలపై బదిలీ వేటు



**తిరుపతి,మే 12 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభం కానున్న వేళ మరికొందరు పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. కోడ్ ఉల్లంఘించి, అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పలువురు ఉన్నతాధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్న ఈసీ తాజాగా మరో ఐదుగురు సీఐలపై చర్యలు తీసుకుంది. తిరుపతికి చెందిన ఐదుగురు సీఐలను అనంతపురం జిల్లాకు బదిలీ చేసింది. వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ తెదేపా నేతలు ఫిర్యాదు చేయడంతో.. సీఐలు జగన్మోహన్‌రెడ్డి, అంజూయాదవ్, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, వినోద్‌కుమార్‌లను అనంతపురంలో ఎన్నికల విధులు నిర్వహించాలని ఈసీ ఆదేశించింది.

# కర్నూలు జిల్లాలో రోడ్డు ప్రమాదం

## సీరియల్ నటి పవిత్ర జయరామ్ మృతి

**కర్నూలు, మే 12 (ఆంధ్రపత్రిక):** తెలుగు సీరియల్ ఇండస్ట్రీటో విషాదం నెలకొంది. సీరియల్ నటి పవిత్ర జయరామ్ కారు ప్రమాదంలో మరణించారు. ఈ ఉదయం ఆమె ప్రయాణిస్తున్న కారు కర్నూలు వద్ద బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పవిత్ర జయరాం అక్కడికక్కడే మరణించినట్టు సమాచారం. ప్రమాద సమయంలో కారులో పవిత్ర తోపాటు ఆమె కుటుంబ సభ్యులు కూడా ఉన్నారని తెలుస్తుంది. ఇక పవిత్ర జయరామ్ విషయానికి వస్తే.. కన్నడ ఇండస్ట్రీకి చెందిన ఆమె రోబో ఫ్యామిలీ అనే సీరియల్ ద్వారా బుల్లితెరకు పరిచయమయ్యారు. అలా కన్నడలో ఎన్నో సీరియల్స్ లో నటించిన ఆమె.. త్రినయని సీరియల్ తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. ఈ సీరియల్లో తిలోత్తమ పాత్ర ద్వారా తెలుగు ప్రేక్షకులను సైతం అలరించారు. ఇక పవిత్ర జయరామ్ మరణవార్తతో పరిశ్రమలో విషాదం నెలకొంది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఇండస్టీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

# అల్లు అర్జున్‌ను వాడుకున్నారు

## చంద్రబాబు నాయుడు

**విజయవాడ, మే 12 (ఆంధ్రపత్రిక):** ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది గంటల సమయమే ఉంది. అన్ని పార్టీలు తమ ప్రచారాన్ని ముగించాయి. ప్రచారానికి చివరిరోజు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. వాస్తవానికి కిషోర్ రెడ్డి, అల్లు అర్జున్ ఇద్దరూ బెస్ట్ ఫ్రెండ్స్. 2019 ఎన్నికల సమయంలో కూడా బన్నీ కిషోర్ రెడ్డికి మద్దతిచ్చారు. ఆ ఎన్నికల్లో దాదాపు 30వేల మెజారిటీతో రవిచంద్ర టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిపై విజయం సాధించారు. మరోసారి అదే వ్యూహంతో రవిచంద్ర బన్నీని ప్రచారానికి తీసుకువచ్చారు. మెగా కుటుంబానికి చెందిన హీరోలంతా పవన్ కల్యాణ్ వైపు ఉంటే అల్లు అర్జున్ తమవైపే ఉన్నాడంటూ వెఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం చేసింది. అయితే వైసీపీ చేస్తున్న ఈ ప్రచారంపై చంద్రబాబు మండిపడ్డారు. అల్లు అర్జున్ కేవలం తన స్నేహితుడి కోసమే ప్రచారం చేయడానికి వచ్చారని, అతని మద్దతు మాత్రం జనసేనకే ఉందన్నారు. కొంతమంది వైసీపీ సైకోలు అల్లు అర్జున్‌ను వాడుకుంటున్నారంటూ విమర్శించారు.

# విజయవాడ హైవేపై కొనసాగిన రద్దీ

(మొదటిపేజీ తరువాయి)

వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఏపీతోపాటు ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట వైపు భారీగా ప్రజలు తమ సొంతూర్లకు తరలి వెళ్తున్నారు. దీంతో విజయవాడ హైవేపై పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ఇక చౌటుప్పల్ సమీపంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. దీంతో చౌటుప్పల్ వరకు వాహనాలు నిలిచిపోయాయి.

# ఓటింగ్ శాతం పెరిగే అవకాశం

**విజయవాడ,మే 12(ఆంధ్రపత్రిక):** మొత్తానికి ఈ ఎన్నికల్లో ఓటింగ్ సరళి మాత్రం అనూహ్యంగా పెరిగే అవకాశం కనిస్తుంది. ఎన్ఆర్ఐలు లక్షలు ఖర్చు పెట్టుకుని కేవలం ఓటు హక్కు వినియోగించుకో వడానికి వస్తున్నారు. ఎక్కువ మంది యువ జంటలు కనిపిస్తున్నారు, సహజంగా డిమాండ్ వున్నప్పుడు ఫ్లైట్ రేట్లు అమాంతంగా పెంచేస్తుంటారు. అయినా ఎవ్వరూ వెనకడుగు వేయలేదు. ఉత్సాహంగా ఓటు కోసం వస్తున్నా రు. తెలంగాణ ప్రవాసుల కన్నా ఆంధ్రప్రదేశ్ వాళ్లే ఎక్కువగా రావడం విశేషం. అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటమే కారణం. రాష్ట్ర భవిష్యత్, రాష్ట్ర అభివృద్ధి కోసమే ఖర్చుకు వెనకాడకుండా కసిగా వచ్చినట్లు చాలా మంది చెప్పారు. ఏ ఒక్కరోజు కాకుండా కుటుంబ సభ్యులతో కలిసి రావడం మరో విశేషం. నిజంగా అభినందనీయం ఇక్కడే ఇండియాలో ముఖ్యంగా స్థానికంగా ఉండి సెలవు రోజు ఏదొక టూర్‌కు వెళ్ళేవారి కన్నా వీళ్ళు నయం! వీళ్ళను స్ఫూర్తిగా తీసుకుని అందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. ఒక బాధ్యతగా భావించి మేలు చేసే నాయకులను ఎన్నుకోవాలి. ఈ లెక్కన చూస్తే ఓటు సరళి విపరీతంగా పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం ఎపి రాజకీయాల్లో కలకలం రేపింది. దీనిపై ఫిర్యాదులు కూడా అందాయి. ఇతర సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై మార్కు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనా హెచ్చరించారు. ఓటర్ల వేళ్లపై చెరగని సిరాతో మార్కు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని.. అలా చేయడం సరికాదన్నారు. భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే చెరగని సిరా ఉంటుందని అన్నారు. ఒకవేళ ఇతర సిరాలతో ఓటర్ల వేళ్లపై మార్కు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల వేళ ఎవరు నిబంధనలు ఉల్లంఘించిన ఏమాత్రం సహించబోము అని గట్టి హెచ్చరిక చేశారు. ఎన్నికల సిరాపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులపై సీఈఓ ముఖేష్ కుమార్ మీనా స్పష్టత ఇచ్చారు. ఎలక్షన్ ఇంక్ భారత ప్రభుత్వం దగ్గర మాత్రమే ఉంటుందని.. ఇతరుల దగ్గర ఉండే ప్రసక్తే లేదని చెప్పారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఏపీలో వర్షాలు పడే అవకాశం ఉండటంతో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ఏదైనా సమస్య వస్తే అదనంగా ఇవిఎంలు రెడీగా ఉన్నాయని మీనా చెప్పారు. వాస్తవానికి ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన ఓటరు వేలిపై సిరా వేస్తారు. దొంగ ఓట్లకు చెక్ పెట్టేలా.. ఒకసారి ఓటు వేసిన ఓటరు మరోసారి ఓటు వేయకుండా ఉండేందుకు సిరా మార్క్ వేస్తారు. అయితే, కొంతమంది ఓటర్ల వేళ్లపై ఇంటి దగ్గరే సిరా ముందుగానే మార్క్ చేసి ఓటు వేయకుండా చేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది.. ఈ విషయం ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో ఎన్నికల సంఘం స్పందించింది.. అలాంటి సిరా ఎన్నికల సంఘం దగ్గర మాత్రమే ఉంటుందని.. వేరే వ్యక్తుల దగ్గర ఉండదని ముఖేష్ మీనా తెలిపారు. అలాంటి ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలాఉంటే.. ఏపీలో ఎన్నికలకు సర్వం సిద్ధమైంది.. ఇప్పటికే.. ఈవీఎంలు, వీవీ ప్యాట్ ల పంపిణీ పక్రియ కొనసాగుతోంది. సాయంత్రం నాటికి సిబ్బంది.. కేంద్రాలకు చేరుకోనున్నారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# సీమలో సాయుధ బలగాలు పెంచండి

## - సిఇవోకు నేతల వినతిపత్రం



**అమరావతి, మే 12 (ఆంధ్రపత్రిక):** రాయలసీమ జిల్లాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సాయుధ బలగాలను పెంచాలని ఎన్డీయే కూటమి నేతలు సీఈవో ముకేశ్ కుమార్ మీనాను కోరారు. ధర్మవరం, జమ్మలమడుగు, బద్వేల్ నియోజకవర్గాలు సమస్యాత్మకంగా ఉన్నాయన్నారు. వీటిని క్రిటికల్ సెన్సిటివ్ నియోజకవర్గాలుగా ఇప్పటికే గుర్తించారన్నారు. కేంద్ర బలగాలను మోహరించాలని ధర్మవరం కూటమి అభ్యర్థి సత్యకుమార్ హైకోర్టులో కేసు వేశారని భాజపా నేత యామినీ శర్మ తెలిపారు. కోర్టు తీర్పు సారాంశాన్ని ఎన్నికల ప్రధానాధికారికి నివేదించామన్నారు. భద్రత పెంచే విషయమై డీజీపీకి కూడా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. రాయలసీమలో ఎన్నికలను ప్రభావితం చేయడానికి అధికార పార్టీ నేతలు ప్రలోభాలకు దిగుతున్నారని ఆరోపించారు.

# ఉండవల్లిలో ఓటేయనున్న చంద్రబాబు

**అమరావతి, మే 12 (ఆంధ్రపత్రిక):** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల సందడి నెలకొంది. సోమవారం అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఉండవల్లిలో నేటి ఉదయం 7.00 గంటలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓటు వేయనున్నారు. ఉండవల్లిలోని గాదె రామయ్య-సీతారావమ్మ మండల పరిషత్ పాఠశాలలో చంద్రబాబు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే పోలింగ్ నేపథ్యంలో ఆయా కేంద్రాల చుట్టుపక్కల పరిసరా ప్రాంతాల్లో ఎన్నికల సంఘం పటిష్ట భద్రత చర్యలు చేపట్టింది. ఏపీలో ఏలాంటి ఘర్షణ వాతావరణం చోటుచేసుకోకుండా పోలీసులు భారీ భద్రత చర్యలు చేపట్టారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు నిరంతరం ఎన్నికల సరళి పకడ్బందీగా జరిగేలా ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తుంది. ఉదయం 7 గంటల నుంచి తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని 96 ఎంపీ స్థానాల కోసం పోలింగ్ జరుగనుంది.

# పది రాష్ట్రాల్లో 96 స్థానాలకు ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

ఝార్ఖండ్(4), మధ్యప్రదేశ్(8), మహారాష్ట్ర(11), ఒడిశా(4), యూపీ(13), ప.బెంగాల్(8), జమ్మూకశ్మీర్(1) స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. లోక్‌సభతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు కూడా ఇదే విడతలో పోలింగ్ నిర్వహించడం తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇక దేశ వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో కీలక నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ విడతలో సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పోటీ చేస్తున్న కన్నౌజ్ నియోజకవర్గంలో పోలింగ్ జరుగుతోంది. బీజేపీకి కంచుకోటగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో కన్నౌజ్‌తో పాటు షాజహాన్‌పూర్, ఖేరీ, ధౌరహర, సీతాపూర్, హర్దోయి, మిస్రిఖ్, ఉన్నావ్, ఫరూఖాబాద్, ఎటా, కాన్పూర్, అక్బర్‌పూర్, బహ్రైచ్ నియోజవర్గాల్లో రేపు ఎన్నికలు నిర్వహించనున్నారు. 4వ విడతలో పోటీలో ఉన్న ప్రముఖుల్లో అఖిలేష్‌తో పాటు టీఎంసీ నేతలు మహువా మొయిత్ర వెస్ట్ బెంగాల్ కృష్ణనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నారు. అలాగే తృణముల్ కాంగ్రెస్ నేత శత్రుఘ్న సిన్హా ఆసన్సోల్ నుంచి పోటీ చేస్తున్నారు. బీజేపీ ముఖ్య నేతలు గిరిరాజ్ సింగ్ బీహార్‌లోని బేగుసరాయి నియోజకవర్గంలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఝార్ఖండ్ నుంచి ఖుంటి నియోజకవర్గంలో అర్జున్ ముండా పోటీ చేస్తున్నారు. మూడో విడతలో అధికారంలో ఉన్న అమిత్ షా వంటి అగ్రనేతలు బరిలో నిలిస్తే ఇప్పుడు ప్రతిపక్షంలోని ముఖ్యనేతలు ఎన్నికల్లో పోటీ చేయడంతో ఆసక్తిగా మారింది.

# నేడు తెలంగాణలో లోక్‌సభ సమరం

(మొదటిపేజీ తరువాయి)

చేస్తోంది. ఈ పార్లమెంట్ ఎన్నికలు ప్రధానంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్ఠాత్మకం కానున్నాయి. గతంలో ఉన్న మూడు సీట్లను మించి సీట్లు సాధిస్తేనే ఆయన నాయకత్వంపై గురికుదురుతుంది. అలాగే మంత్రులకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఒక్కో పార్లమెంట్ నియాజకవర్గానికి మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్నారు. గతంలో ప్రాతినిధ్యం వహించిన రేంవత్ రెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మల్కాజిగిరి, భువనగిరి, నల్లగొండల్లో గెలుపు ముఖ్యం. అలాగే పాలమూరులోని రెండు సీట్లు కూడా సిఎం రేవంత్‌కు ప్రతిష్టాత్మకం కానున్నాయి. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్నాయి. ఆ క్రమంలో ఇప్పటి వరకు మూడు దశలో.. మొత్తం 285 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. నేడు నాలుగో దశ పోలింగ్ జరుగుతుంది. ఇంకా మూడు దశలు మే 20, మే 25, జూన్ 1వ తేదీన జరగనున్నాయి. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభం కానుందీ. అదే రోజు.. దేశంలోని ఓటరు ఏ పార్టీకి అధికారం కట్టబెడతాడనే విషయం స్పష్టం కానుంది. అలాగే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సైతం అదే రోజు లెక్కించనున్నారు. దీంతో ఆయా రాష్ట్రాల్లోని ఓటర్లు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది సుస్పష్టం కానుంది. రాష్ట్రంలో మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్లు ఉండగా. ఇందులో సగానికి పైగా మహిళా ఓటర్లే ఉన్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలకుగాను 13 నియోజక వర్గాల్లో మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల 809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్లలో ఎండలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని సూచించింది ఎన్నికల సంఘం. 9,900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన ఎన్నికల సంఘం, అలాంటి ఏరియాల్లో ప్రత్యేక బలగాలతో నిఘా పెట్టేలా ప్లాన్ చేసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలను నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఎన్నికల సంఘం.. అలాంటి ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగాలని నిర్ణయించింది. రాష్ట్ర పోలీసులతో పాటు ఎన్నికల విధుల్లో భాగంగా కేంద్రం నుండి 175 కంపెనీలు విధుల్లో ఉండనున్నాయి. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల్లో వ్యయ పరిశీలకులుగా 14 మందిని నియమించారు. జనరల్ పరిశీలకులుగా 17 మందిని నియమించారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది సామాగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వారిని ప్రత్యేక వాహనాల్లో భద్రత మధ్య చేరవేశారు.





అమరావతి పెనుమాక గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం బ్రహ్మశ్రీ బాలాజీ రంగాచార్య ఆధ్వర్యంలో పుష్ప యాగం నిర్వహించారు.

# జాగ్రత్త వహించి ఓటు వేయాలని విజ్ఞప్తి



**రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా శ్రేయస్సు**
**ఒంగోలు పార్లమెంటు ఓటరు మహాశయులకు గమనిక**
**స్వతంత్ర అభ్యర్థికి కూడా ఎన్నికల సంఘం "గాజు గ్లాసు" గుర్తు కేటాయింపు**
**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించండి**
**ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి**

**ఒంగోలు, మే 12 (ఆంధ్రపత్రిక) :** మా అన్న మాగుంట సుబ్బరామరెడ్డి 1991లో ప్రకాశం జిల్లాలో రాజకీయ రంగప్రవేశం చేసినప్పటినుండి మా మాగుంట కుటుంబం మా స్వంత నిధులతోను మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరంగాను జిల్లాలో ఎన్నో ప్రజా సేవ విద్య, వైద్యం, రక్షిత మంచినీరు, ఉపాధి, వంతెనలు, రోడ్లు, రైలు ఓవర్-అండర్ బ్రిడ్జీలు, రైలు మార్గాలు, రైతులకు మద్దతు ధరలు, ఎస్సీ,ఎస్టీ,బిసి మరియు మైనారిటీల సంక్షేమ పథకాలు మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలను మా మాగుంట కుటుంబం నిర్వహించుచున్నది. ప్రస్తుతం మన రాష్ట్రం-ప్రజలు అన్ని విధాలుగా-అన్ని రంగాలలో వెనుకబడడం జరిగింది. రాష్ట్ర దశ-దిశలను మార్చవలసిన అవసరం ఏర్పడిరది. కనుక, రాష్ట్ర అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని సాధించే సత్తా-సమర్ధత గల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, భారతీయ జనతా పార్టీ నాయకులు, నరేంద్ర మోదీ జనసేన పార్టీ అధ్యక్ష్యులు, పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో కలసి 3 పార్టీల కూటమి ఏర్పడిరది. ఆ కూటమి బలపరచిన ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్ధిగా నేను నా సహచర అసెంబ్లీ అభ్యర్థులుగా, ఒంగోలుకు దామచర్ల జనార్ధన్ రావు, కొండపికి డోలా బాల వీరాంజనేయస్వామి, దర్శికి డా.గొట్టిపాటి లక్ష్మి, కనిగిరికి డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరుకు ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురానికి కందుల నారాయణ రెడ్డి, యర్రగొండ పాలానికి గూడూరి ఎరిక్షన్ బాబు పోటీ చేస్తున్నాము. రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా శ్రేయస్సు, వారి అభివృద్ధి, వారికి కావలసిన సంక్షేమ పథకాలను రెండు కళ్ళుగా దృష్టిలో పెట్టుకొని మూడు పార్టీల కూటమి పలు హామీలను ప్రకటించాయి. ఒంగోలు పార్లమెంటుకు పోటీ చేయుచున్న ఒక ఇండిపెండెంట్ (స్వతంత్ర) అభ్యర్ధికి ఎన్నికల సంఘం జనసేన పార్టీ గుర్తు "గాజు గ్లాసు" గుర్తును కేటాయించింది. అందువల్ల పార్లమెంటుకు చెందిన ఇ.వి.యం.లో సైకిల్ గుర్తుతో పాటు "గాజు గ్లాసు" గుర్తు కూడా వుంటుంది. కాని, ఆ "గాజు గ్లాసు" గుర్తు జనసేన పార్టీకి సంబందించిన గుర్తు కాదు. అందువలన, జాగ్రత్త వహించి మీరు వేసే మొదటి ఓటు 4వ నెంబరు గడిలోని సైకిల్ గుర్తుపై ఒంగోలు పార్లమెంటు సభ్యునికి మరియు రెండవ ఓటు శాసన సభ్యునికి అని గుర్తుంచుకొని సైకిల్ గుర్తుపై మీ ఓటు ముద్ర వేయవలసినది. జిల్లా ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, కోపతాపాలకు లోనుకాకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావీయకుండా, ప్రశాంత వాతావరణంలో ఈ ఎన్నికలు జరిగేదానికి సహకరించి మన జిల్లాకు మంచి పేరు తేవాలనేదే నా ఆకాంక్ష. కనుక, మీరు విజ్ఞతతో అలోచించి నేడు జరిగే సార్వత్రిక ఎన్నికలలో జాగ్రత్తగా ఇ.వి.యం.ను పరిశీలించి, తెలుగుదేశం పార్టీకి చెందిన 4వ నెంబరు గడిలో గల సైకిల్ గుర్తుపై మీ పవిత్రమైన ఓట్లు వేసి, వేయించి ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్ధిగా పోటీచేస్తున్న నన్ను తెలుగుదేశం పార్టీ తరపున అసెంబ్లీ అభ్యర్దులుగా పోటీచేస్తున్న నా సహచర శాసనసభ్యులను అఖండ మేజారిటీతో గెలిపించి, మీకు సేవ చేసే భాగ్యాన్ని కూటమి ప్రకటించిన హామీలన్నిటినీ నెరవేర్చే అవకాశాన్ని మాకు కల్పించి, మిమ్ములను, మీ పిల్లల భవిష్యత్‌ను, రాష్ట్రాన్ని కాపాడుకోవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను.








ఆదివారం విజయవాడలోని ఐజీఎంసీ స్టేడియంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల డ్యూటీ అధికారులు ఎన్నికల సామగ్రిని ఏర్పాటు చేసిన దృశ్యం

ఆంధ్రపత్రిక ఫోటోలు సి.హెచ్.విజయ భాస్కర్

# జిల్లాలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



**- ఓటు హక్కును వినియోగించుకోనున్న 17.04 లక్షల మంది ఓటర్లు**
**- 13,402 ఎన్నికల అధికారులు, సిబ్బందితో పోలింగ్ నిర్వహణ**
**- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు, సిబ్బంది**
**- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**విజయవాడ, మే 12 (ఆంధ్రపత్రిక) :** జిల్లాలో సాధారణ ఎన్నికలను కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని.. 1,874 కేంద్రాల్లో 13,402 పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల నిర్వహణకు ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో చేరుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారులు, సిబ్బందికి స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో ఎన్నికల సామగ్రి పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 17.04 లక్షల మంది ఓటర్లు వారి ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. సుమారు 13,402 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేయడం జరిగిందని.. వాటికి సమకూర్చిన వాహనాల ద్వారా కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకునేందుకు సిద్దంగా ఉన్నారని సాయంత్రం 3 గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని పోలింగ్ నిర్వహణకు సిద్దంగా ఉండేలా సూచించామన్నారు. నియోజకవర్గాల ఎన్నికల అధికారులు వారి పరిధిలో ఎన్నికల అధికారులకు, సిబ్బందితో పోలింగ్ బూత్‌ల్లో ఏర్పాట్లను పూర్తిచేసుకొని 13వ తేదీ సోమవారం ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. మాక్ పోలింగ్‌లో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నమైతే వాటిని పరిష్కరించి ఏడు గంటల కల్లా అసలు పోలింగ్‌ను ప్రారంభించి, ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి పోలింగ్ ప్రాంతంలో తాగునీరు, మరుగుదొడ్లు, నీడ, కుర్చీలు, చక్రాల కుర్చీలు, ప్రాథమిక చికిత్స తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 1,200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 6 తర్వాత కూడా పోలింగ్ జరిగే అవకాశమున్నందున లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు మొబైల్ ఫోన్లు తీసుకురావొద్దని సూచించారు. పోలింగ్ స్టేషన్‌లో మొదట పార్లమెంటు నియోజక వర్గ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఉంటాయన్నారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో 17 మంది, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 20 మంది పోటీలో నిలవడంతో ఈ నియోజక వర్గాల్లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉపయోగించనున్నట్లు తెలిపా రు. ఓటర్లు ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు సహాయ కేంద్రం సేవలందిస్తుందని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ స్టేషన్లలో సీఏపీఎఫ్ యేతర వీడియోగ్రఫీ వంటి ఏర్పాట్లు చేశామన్నారు. ఈవీఎంలకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే 15 నిమిషాల సమయంలో సరిదిద్దేందుకు అనువుగా ఏర్పాట్లు చేశామని.. సెక్టార్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు (ఏఎల్ఎంటీ)లతో పాటు ప్రతి నియోజకవర్గంలో ముగ్గురు చొప్పున బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ పూర్తయిన అనంతరం జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకవర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ జరిగిన చోటే రిసెప్షన్ కేంద్రాలు ఉంటాయని.. అక్కడి ఇంటర్మీడియెట్ స్ట్రాంగ్‌రూమ్‌ల్లో ఈవీఎంలను భద్రపరచడం జరుగుతుందన్నారు. అదే విధంగా విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, విజయవాడ ఈస్ట్, మైలవరం నియోజకవర్గాలకు సంబంధించి నోవా, నిమ్రా కళాశాలల్లో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నోవా, నిమ్రా కళాశాలల్లో 27 స్ట్రాంగ్ రూమ్‌లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు.

# సాయి మందిరంలో శివసత్తాహం

## మట్టి విగ్రహాల నిమజ్జనం



**గవర్నర్పేట, మే 12 (ఆంధ్రపత్రిక) :** లెనిన్ సెంటర్లోని ఓం శ్రీ షిర్డినాగసాయిబాబా-నాగమానసాదేవి మందిరంలో శివసతా బిహం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహాశివుని, గణపతి, మహానంది మట్టి విగ్రహాలను ప్రతిష్టించి ఈనెల 4వ తేదీ నుంచి నిత్య పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం కావడంతో మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో ఆదివారం 108 లీటర్ల ఆవుపాలతో శివలింగానికి అభిషేకం, అన్నాభిషేకం, లక్షలాది పూలతో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మట్టి విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాన్ని వేడుకతో నిర్వహించారు.

# అధికారులకు 5458 బస్సులు ఏర్పాటు

**విజయవాడ, మే 12 (ఆంధ్రపత్రిక) :**మే 13 వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది మరియు సామగ్రి రవాణా కోసం ఆయా జిల్లాల ఎన్నికల అధికారులకు 5458 బస్సులను ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ఏర్పాటు చేసింది. ఇవి ఆర్టీసీ షెడ్యూల్ బస్సులలో సుమారు 55 శాతం బస్సులు.అయినప్పటికీ పొరుగు రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఓటు వేసేందుకు వచ్చే ప్రయాణి కులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా రోజూ నడిచే సర్వీసులతో పాటు, అదనంగా మే 8 నుండి 12 తేదీ వరకు హైదరాబాద్ నుండి 1066 మరియు బెంగుళూరు నుండి 284 ప్రత్యేక బస్సులు కూడా ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.ఏర్పాటు చేసింది.విజయవాడ నుండి విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, నెల్లూరు, కాకినాడ, ఏలూరు, ఒంగోలు, గుంటూరు తదితర ప్రాంతాలకు రద్దీని బట్టి ప్రత్యే క బస్సులు నడపబడుతున్నవి. అంతేకాకుండా హైదరాబాద్ నుండి విజయవాడకు వచ్చే ప్రయాణికు లు అత్యధికంగా ఉండడం వలన రద్దీని బట్టి మరికొన్ని ప్రత్యేక బస్సులు నడపబడుతున్నవి. ప్రయాణీ కుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయు నిమిత్తం ఆయా జిల్లాల అధికారులు బస్ స్టేషన్లలో పర్యవేక్షిస్తున్నారు.ఎక్కడైనా సుమారు 30 నుండి 40 మంది ప్రయాణికులు ఒకే గమ్య స్థానా నికి బస్సు కోసం ఎదురు చూస్తున్నచో ఆర్టీసీ కేంద్ర కార్యాలయంలోని ఎలక్షన్ సెల్ నెంబర్ 99591 11281 సంప్రదించిన యెడల ఆ సమాచారాన్ని ఆయా జిల్లాల అధికారులకు తెలియజేసి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయబడునని ఎం.డి. సిహెచ్. ద్వారకా తిరుమలరావు, ఐ.పి.ఎస్.తెలిపారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com